# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :08 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: గురువారం 22-02-2024 | పేజీలు:4 వెల: 2.00


## శ్రీశైలంలో మహాకుంభాభిషేకం

శ్రీశైలం,మహాకుంభాబిషేకం క్రతువులు ప్రత్యేక పూజలు శ్రీశైలంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆరు రోజులపాటు ఆలయంలో యాగాలు, హోమాలతో వేదపండితుల ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కంచి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతిస్వామి, శ్రీశైలం జగద్గురు పీఠాధిపతి చెన్నసిద్ధరామ, పండిరాధ్యులు కాశీ పీఠాధిపతి మల్లికార్జునమహాస్వామి మహాకుంభాబిషేకం పూజలలో పాల్గొనేందుకు శ్రీశైలం ఆలయానికి చేరుకున్నారు. ఉదయం నుంచి ఆలయంలో అర్చకులు, వేదపండితులు ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్నారు. ఉదయం 9:45 ఉభయ దేవాలయాల గర్భాలయ విమాన గోపురాలకు మూలామూర్తులకు.. దేవతామూర్తులకు శాస్త్రోక్తంగా మహాకుంభాబిషేకం నిర్వహించనున్నారు. మహాకుంభాబిషేకం పూజలలో మంత్రి కొట్టు సత్యనారాయణ, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి దంపతులు పాల్గొన్నారు. మహాకుంభాబిషేకం పూజల సందర్భంగా ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు స్వామి అమ్మవార్ల దర్శనాలను ఈఓ పెద్దిరాజు తాత్కాలికంగా నిలిపివేశారు.

## జనసంద్రంగా మారిన మేడారం



ములుగు,ఫిబ్రవరి21: మేడారం జనసంద్రంగా మారిపోయింది. దారులన్నీ అటువైపే అన్నట్టుగా అక్కడి జనసందోహం అడుగులు వేస్తున్నారు. నేడు మహాజాతర ప్రారంభం సందర్భంగా సమ్మక్క-సారలమ్మల భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. దీంతో ఆలయం ప్రాంగణాలన్నీ భక్తులతో నిండిపోయాయి. భక్తులు పెద్ద సంఖ్యలో జంపన్నవాగులో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు.కాగా మేడారం మహాజాతరకు సర్వం సన్నద్ధమైంది. బుధవారం సారలమ్మర రాకతో నాలుగు రోజుల జాతర షురూ అయ్యింది. ఈ మేరకు తెల్లవారుజాము నుంచే తల్లి కొలువైన కన్నెపల్లిలో కార్యక్రమాలు మొదలయ్యాయి. పొద్దున్నే సారలమ్మ ఆలయాన్ని శుద్ధి చేసి అలికి ముగ్గులతో అలంకరించారు. ప్రధాన పూజారి అయిన కాక సారయ్య పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం ఆదివాసీ పూజారులు రహస్య పూజలు చేస్తారు.

ఈ సమయంలోనే పూజారి సారయ్యను సారలమ్మ ఆవహిస్తుంది. తర్వాత సారలమ్మను (సారయ్య రూపంలో) ఆలయం నుంచి గద్దెల వైపు పూజారులు తీసుకొస్తారు. రాత్రి పగిడిద్దరాజు, గోవిందరాజులను కూడా గద్దెలపైకి తీసుకొస్తారు. మహాజాతర మొదలవనున్న వేళ మేడారం ఇప్పటికే జనసంద్రంగా మారిపోయింది. దారులన్నీ అటువైపే అన్నట్టుగా పరిస్థితి మారిపోయింది.సమ్మక్క గారాల బిడ్డ అయిన సారలమ్మ ధైర్యానికి, వీరత్వానికి, త్యాగానికి ప్రతీక. 12వ శతాబ్దంలో తమ గిరిజన ప్రాంతాన్ని కాపాడుకునేందుకు కాకతీయలతో సారలమ్మ యుద్ధం సాగించిన తీరును, వీరమరణం ద్వారా ఆమె త్యాగాన్ని భక్తులు స్మరించుకుంటూ దైవంగా కొలుస్తారు. తల్లిని మొక్కితే సంతానం ప్రాప్తిస్తుందని, రుగ్మతలు పోతాయని భక్తుల విశ్వాసం. ఫలితంగా మేడారానికి సాగుతున్న సమయంలో సారలమ్మకు కన్నెపల్లిలో భక్తులు ఎదురెళ్లి మంగళహారతులు ఇస్తారు. సంతానం కలగాలని, సమస్యలు తీరాలని తడి బట్టలతో భక్తులు వరం పడతారు.

## మేడారం జాతర అద్భుతం..



న్యూఢిల్లీ,ఫిబ్రవరి21: ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగ, తెలంగాణ కుంభమేళగా పిలిచే మేడారం సమ్మక్క సారక్క జాతర నేటి నుంచి ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'మేడారం జాతర.. గిరిజనుల అతిపెద్ద పండుగల్లో ఒకటి. ఈ జాతర భక్తి, సంప్రదాయం, సమాజ స్ఫూర్తిల గొప్ప కలయిక. మనం సమ్మక్క- సారక్కలకు ప్రణమిల్లుదాం. వారు అభివ్యక్తీక రించిన ఐక్యతా స్ఫూర్తిని, పరాక్రమాన్ని గుర్తు చేసుకుందాం. మన సాంస్కృతిక వారసత్వానికి చిరకాల స్ఫూర్తిగా నిలిచే ఈ సమ్మక్క-సారక్క మేడారం జాతర ప్రారంభోత్సవానికి శుభాకాంక్షలు' అంటూ ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది. కాగా, తెలంగాణలో అతి పెద్ద మహా కుంభవేళగా భావించే మేడారం మహాజాతర రెండేళ్లకు ఒకసారి జరుగుతుంది. ఈ ఏడాది బుధవారంఈ మహాజాతర మొదలైంది. జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో భక్తులు ఇప్పటికే భారీ సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. ఇంకా పెద్ద ఎత్తున భక్తులు వస్తూనే ఉన్నారు. తెలంగాణతోపాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఒడిశా తదితర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు భారీగా మేడారం తరలి వస్తున్నారు. సమ్మక్క తనయుడు కన్నెపల్లిలో కొలువైన జంపన్న మంగళవారం రాత్రి 7.09 గంటలకు బయలుదేరి 8 గంటలకు వాగు ఒడ్డున ఉన్న గద్దెపైకి చేరుకున్నాడు. పూజారి పోలెబోయిన సత్యం కన్నెపల్లిలోని ఇంటిలో పూజా సామగ్రిని శుద్ధిచేసిన అనంతరం జంపన్న గద్దెకు అలుకుపూతలు నిర్వహించి ఆయన ప్రతిరూపమైన డాలు, కర్రకు ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. గ్రామ మహిళలు ఊరు పొడవునా నీళ్లారబోస్తూ జంపన్నను సాగనంపారు. కన్నెపల్లిలోని సారలమ్మ గుడిలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. సారలమ్మను కన్నెపల్లి నుంచి మేడారం గద్దెలపైకి తెచ్చే ప్రక్రియ ఇవాళ మొదలైంది. ఆదివాసీ సంప్రదాయం ప్రకారం సాయంత్రం ఆరు గంటలకు పూజలు నిర్వహిస్తారు. ఆదివాసీ పూజారులు, మంత్రి సీతక్క, ములుగు కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్లు, ఏఎస్పీలు కలిసి కన్నెపల్లి నుంచి సారలమ్మను మేడారంలోని గద్దెల వద్దకు తీసుకొస్తారు.

## సమ్మక్క, సారక్కల నామస్మరణతో తెలంగాణ ఆధ్యాత్మిక వాతావరణం..



హైదరాబాద్,మేడారం జాతరను పురస్కరించుకొని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మేడారం జాతర ఆదివాసీ ఆత్మగౌరవానికి, తెలంగాణ సాంస్కృతిక వైవిధ్యానికి ప్రతిక అని మంత్రి పేర్కొన్నారు. సమ్మక్క, సారక్కల నామస్మరణతో నేడు యావత్ తెలంగాణలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని తెలిపారు. నియంతృత్వానికి వ్యతిరేకంగా సమ్మక్క, సారక్కలు వీరోచిత పోరాటం చేసి, వీరమరణం పొందినా తెలంగాణ ప్రజల గుండెల్లో సదా జీవించే ఉన్నారన్నారు. ఆత్మగౌరవమే ఆభరణంగా బతుకుతున్న తెలంగాణ బిడ్డలకు సమ్మక్క, సారక్కలే స్ఫూర్తి ప్రదాతలు అని మంత్రి పేర్కొన్నారు. సమ్మక్క, సారక్కల స్ఫూర్తితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ గొప్ప సంకల్ప బలంతో పోరాటం చేసి నియంతృత్వ పాలనకు చరమగీతం పాడిందన్నారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం కొలువైన వెంటనే మేడారం జాతరను నిర్వహించుకునే అవకాశం కలగటం అదృష్టంగా భావిస్తున్నామని మంత్రి అన్నారు. మేడారం మహా జాతర ఆసియా ఖండంలోనే అతి పెద్ద జాతరగా నిలవడం తెలంగాణ ఖ్యాతిని, జాతర ప్రాశస్త్యాన్ని ప్రపంచానికి చాటుతున్నదని అన్నారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం మేడారం జాతరను అత్యంత వైభవోపేతంగా, ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు సకల ఏర్పాట్లను చేసిందని మంత్రి పేర్కొన్నారు.అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ భక్తులకు 24 గంటలు అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో మేడారం జాతరకు జాతీయ హోదా తేలేకపోయారని, కాంగ్రెస్ ప్రభుత్వం జాతీయ హోదా తెచ్చేందుకు శాయశక్తులా కృషి చేస్తుందని మంత్రి పేర్కొన్నారు.ప్రభుత్వం కల్పించిన అన్ని సౌకర్యాలను వినియోగించుకుంటూ,గుండెల నిండా భక్తితో అమ్మవార్లను దర్శిం చుకొని, క్షేమంగా ఇళ్ళకు చేరుకోవాలని ప్రజలకు మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు.

## బీజేపీకి ఏపార్టీతో పొత్తు అవసరం లేదు..



యాదాద్రి : తమకు ఏ పార్టీతో పొత్తు పెట్టుకునే అవసరం లేదని బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. తమ సొంత కాళ్లపై నిలబడి పోటీ చేసి గెలుస్తామనే ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ అధిష్టానం ఆదేశిస్తే మల్కాజ్‌గిరి స్థానం నుంచి పోటీచేస్తానని మరోసారి ఈటల పేర్కొన్నారు. యాదగిరిగుట్టలో ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా బుధవారం ఈటల రాజేందర్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. మేడిగడ్డపై సీబీఐ విచారణ కోరిన కాంగ్రెస్ అధికారం వచ్చాక మాట మార్చిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి, తప్పుదోవ పట్టించి హామీలు ప్రకటించిందని మండిపడ్డారు. ఆశల పల్లకిలో ప్రయాణం చేసే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోందని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ హామీలపై ప్రజల భ్రమలు తొలుగుతున్నాయన్నారు ఈటల. ఉచిత బస్సు పథకంతో ప్రయాణికుల సంఖ్య, అక్యూపెన్సీ పెరిగినప్పటికీ బస్సుల సంఖ్య పెరగలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ హామీలపై ఆర్థిక నిపుణుల సలహాలు తీసుకున్నారా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ అప్పుల కోసం కేంద్రం చుట్టూ తిరుగుతున్నారని ధ్వజమెత్తారు.

### దేశ ప్రజలంతా మోదీ వైపే..

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం పురోగతి సాధిస్తుందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. హామీలు ఇవ్వకుండానే అమలు చేసిన గొప్ప వ్యక్తి ప్రధాని మోదీ అని.. రూ.6300కోట్లతో మూతపడిన ఎరువుల కర్మాగారాన్ని ప్రారంభించారని ప్రశంసించారు. నిజామాబాద్‌లో పసుపు బోర్డు పెట్టి నేనున్నానని భరోసా ఇచ్చారని ప్రస్తావించారు. దక్షిణాన రూ.26వేల కోట్లతో రిజినల్ రింగ్ రోడ్డు మంజూరు చేశారని తెలిపారు.

### ఒకప్పుడు బాంబుల మోత..మోదీ పాలనతో అంతా ప్రశాంతత..

'ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలకు అధికారంలో ఉండగా కేసీఆర్ సమయం ఇవ్వకుండా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. కేసీఆర్ లక్ష రూపాయాల రుణమాఫీ ఐదేళ్ళ కాలంలో పూర్తి స్థాయిలో జరగలేదు. రెండు లక్షల రుణ మాఫీ ఒకటే దఫా చేయాలంటే సాధ్యం కానీ పరిస్థితి. గతంలో కేసీఆర్ జీతాలు ఇవ్వడానికి ఇబ్బంది పడ్డారు. రేవంత్ రెడ్డి ఇప్పుడు ఇచ్చిన హామీలను అరచేతిలో వైకుంఠం చూపెడతున్నారు. 400లకు పైగా ఉన్న హామీలను మరోసారి కాంగ్రెస్ చదువుకోవాలి. కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన ఇండియా కూటమి అతుకుల బొంతగా మారింది. దేశం ఒక్కప్పుడు బాంబుల మోతలు, మత కలహాలు ఉండేది. బీజేపీ పాలనలో దేశమంతా ప్రశాంతంగా ఉంది' అని పేర్కొన్నారు.

## డిఎస్సీ పై హైకోర్టు స్టే...





అమరావతి,ఫిబ్రవరి21: సెకండరీ గ్రేడ్ టీచర్స్(ఎస్‌జీటీ) పోస్టుల భర్తీకి బీఈడీ అభ్యర్థుల అనుమతిపై ఏపీ హైకోర్టు స్టే విధించింది. ఆ అభ్యర్థులను అనుమతించబోమని రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ శ్రీరామ్ ఉన్నత న్యాయస్థానానికి తెలిపారు. బీఈడీ అభ్యర్థులను ఎస్‌జీటీ పోస్టులకు అనుమతించడంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. తొలుత మంగళవారం విచారణ చేపట్టిన కోర్టు.. బుధవారానికి వాయిదా వేసింది. బీఈడీ అభ్యర్థులను అనుమతించే రూల్‌పై బుధవారం స్టే విధిస్తూ ఆదేశాలు జారీచేసింది. మంగళవారం జరిగిన విచారణలో ఉన్నత న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎస్‌జీటీ పోస్టుల భర్తీకి బీఈడీ అభ్యర్థులను ప్రభుత్వం అనుమతించడాన్ని ప్రాథమికంగా తప్పుపట్టింది. ఈ నిర్ణయం సుప్రీంకోర్టు తీర్పునకు భిన్నంగా ఉందని స్పష్టం చేసింది. విద్యార్థులతో ప్రయోగాలు చేస్తామంటే ఒప్పుకొనేది లేదని తేల్చిచెప్పింది. ఒకానొక దశలో డీఎస్సీ నోటిఫికేషన్‌పై స్టే ఇచ్చేందుకు ధర్మాసనం సిద్ధపడింది. హాల్ టికెట్లు జారీచేయవద్దని వ్యాఖ్యానించింది. అడ్వొకేట్ జనరల్(ఏజీ) శ్రీరామ్ స్పందిస్తూ మధ్యంతర ఉత్తర్వులివ్వొద్దని అభ్యర్థించారు. హాల్ టికెట్లను ఈనెల 22 నుంచి జారీచేస్తామన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తరఫున కోర్టుకు వివరాలు సమర్పించేందుకు విచారణను 21కి వాయిదా వేయాలని కోరారు. ఈ మేరకు ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టి తాజా ఆదేశాలు ఇచ్చింది. ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి విడుదలచేసిన ఏపీ డీఎస్సీ-2024కు సంబంధించి సెకండరీ గ్రేడ్ టీచర్స్ పోస్టుల భర్తీకి బీఈడీ అభ్యర్థుల అనుమతిపై ఏపీ హైకోర్టు 'స్టే' విధించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే చాలా మంది బీఈడీ అభ్యర్థులు ఎస్‌జీటీ పోస్టులకు దరఖాస్తు చేసుకున్నారు. ఫీజు చెల్లింపు గడువు కూడా ఫిబ్రవరి 21తో ముగియనుంది, ఫిబ్రవరి 22 వరకు దరఖాస్తుల సమర్పణకు గడువు ఉంది. కోర్టు నుంచి స్టే ఆర్డర్ వచ్చిన నేపథ్యంలో బీఈడీ అభ్యర్థులకు ఎస్‌జీటీ పోస్టులకు దూరంగా పెట్టనున్నారు. అయితే ఇప్పటికే దరఖాస్తు ఫీజు రూ.750 చెల్లించిన బీఈడీ అభ్యర్థులకు ప్రభుత్వం ఫీజులను తిరిగి వాపసు చేయనుందా లేదా అనేది తెలియాల్సి ఉంది. కోర్టు ఆదేశాలతో ఇప్పటివరకు ఎస్‌జీటీ పోస్టులకు దరఖాస్తు చేసుకోలేకపోయిన బీఈడీ అభ్యర్థులు ఇక దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరంలేకుండా పోయింది. బుధవారం జరిగిన విచారణలో ఎస్‌జీటీ పోస్టులకు బీఈడీ అభ్యర్థులను ప్రభుత్వం అనుమతించడాన్ని హైకోర్టు ప్రాథమికంగా తప్పుపట్టింది. ఈ నిర్ణయం సుప్రీంకోర్టు తీర్పునకు భిన్నంగా ఉందని స్పష్టం చేసింది. విద్యార్థులతో ప్రయోగాలు చేస్తామంటే ఒప్పుకొనేది లేదని తేల్చిచెప్పింది. ఒకానొక దశలో డీఎస్సీ నోటిఫికేషన్‌పై స్టే ఇచ్చేందుకు ధర్మాసనం సిద్ధపడింది. హాల్‌టికెట్లు జారీచేయవద్దని వ్యాఖ్యానించింది. అడ్వొకేట్ జనరల్(ఏజీ) శ్రీరామ్ స్పందిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వొద్దని అభ్యర్థించారు. హాల్‌టికెట్లను ఫిబ్రవరి 22 నుంచి జారీచేస్తామన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తరఫున కోర్టుకు వివరాలు సమర్పించేందుకు విచారణను 21కి వాయిదా వేయాలని కోరారు. ఈ మేరకు ధర్మాసనం విచారణను బుధవారానికి వాయిదా వేసింది. ఇక బుధవారం విచారణ ప్రారంభంకాగానే.. స్టే విధిస్తూ కోర్టు నిర్ణయం తీసుకుంది. ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్(టీజీటీ) పోస్టులకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు తమ టెట్ స్కోర్ తాజా సమాచారాన్ని బుధవారం(ఫిబ్రవరి 21న) సాయంత్రంలోగా అప్‌డేట్ చేసుకునేందుకు గడువు ఇచ్చినట్లు గురుకుల పాఠశాలల నియామక బోర్డు ఫిబ్రవరి 20న ఒక ప్రకటనలో తెలిపింది. గడువు ముగిసిన తరువాత ఈ పోస్టులకు 1:2 నిష్పత్తిలో మెరిట్ అభ్యర్థుల జాబితాను విడుదల చేసి వారి సర్టిఫికెట్లను పరిశీలిస్తామని వివరించింది. అనంతరం 4,020 పోస్టులకు ఎంపికైన వారి వివరాలను వెల్లడించనుంది. డీఎస్సీకి దరఖాస్తు చేసేందుకు వెళ్లిన అభ్యర్థులు సర్వర్ సమస్య తలెత్తడంతో ఇంటర్నెట్ కేంద్రాల వద్ద గంటల తరబడి పడిగాపులు కాస్తూ ఇబ్బందులు పడ్డారు. ఒకవైపు పరీక్ష ఫీజు చెల్లింపు గడువు ముగుస్తుండటంతో.. ఎక్కువ మంది ఫిబ్రవరి 20న దరఖాస్తు చేసుకోవడానికి ప్రయత్నించారు. దీంతో సర్వర్ సమస్య తలెత్తి వెబ్‌సైట్ ఓపెన్ కాలేదు. హడావుడిగా ప్రకటన చేయడం, షెడ్యూల్ ఇవ్వడంతోనే ఈ తరహా సమస్యలు వస్తున్నాయని అభ్యర్థులు పలువురు వాపోతున్నారు. దరఖాస్తుకు వారం మాత్రమే గడుగు ఏంటని ప్రశ్నిస్తున్నారు.

### కరెంట్ తీగలు తగిలి పశువులకాపరి మృతి

జయశంకర్ భూపాలపల్లి,అడవి పందుల కోసం పెట్టిన కరెంట్ తీగలకు తగిలి ఓ పశువుల కాపరి మృతి చెందాడు. ఈ విషాదకర సం ఘటన జిల్లాలోని టేకుమట్ల మండలం కుందనపల్లి గ్రామ శివారులో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొంతమంది రైతులు మొక్కజొన్న చేనుకు అడవి జంతువుల నుంచి రక్షణగా వేసుకున్న కరెంటు వైర్లకు తగిలి అదే గ్రామానికి

## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు ఆరు గ్యారేజ్ లలో చేరాయి...



మహబూబ్‌నగర్:కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలు ఆరు గ్యారేజీలుగా మారాయని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. విజయ సంకల్ప్ యాత్రలో భాగంగా మహబూబ్‌నగర్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ. ఆరు గ్యారెంటీల అమలుకు నిధులు ఎలా సమకూరుస్తారో చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.హామీల అమలు కోసం నిధులు సమకూర్చడంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రణాళిక లేదన్నారు. ఆరు గ్యారెంటీలు ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలన్నారు. కర్ణాటకలో కరెంటు సమస్యతో రైతులు రోడ్డున పడ్డారన్నారు. కేవలం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా తెలంగాణ ప్రజల జీవితాలు బాగుపడతాయనుకోవడం సరికాదన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులు నిర్లక్ష్యానికి గురవుతున్నారని మండిపడ్డారు.మరోసారి మోదీ ప్రధాని కావడం ఖాయమన్నారు. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా ఓవైసీ ,కేసీఆర్, రాహుల్ గాంధీ ఎంతమంది దిగొచ్చిన మోదీని అడ్డుకోలేరన్నారు. బీజేపీకి ఈ ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు ఉండదని మరోసారి స్పష్టం చేశారు.'రాష్ట్రంలో బీఆర్ఎస్, కేసీఆర్ ఆవశ్యకత లేదు. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు బీఆర్ఎస్‌కు ఎజెండా లేదు. ఆ పార్టీ పదేళ్ల పాలనలో చేసిందేమీ లేదు. అధికార దుర్వినియోగం, అహంకారం, అవినీతి వల్లే ప్రజలు తిరస్కరించారు. కాంగ్రెస్ పార్టీకి ప్రధాని అభ్యర్థి ఎవరో ఇప్పటికీ తెలియదు. దేశంలో కేవలం మూడు రాష్ట్రాల్లోనే కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఆ మూడు రాష్ట్రాల్లోనూ బీజేపీదే విజయం. దేశంలో తొమ్మిదిన్నరేళ్లుగా ఎలాంటి అవినీతి లేకుండా మోదీ పాలన సాగిస్తున్నారు. బీజేపీ విజయసంకల్పయాత్రకు అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన వస్తోంది' అని కిషన్‌రెడ్డి తెలిపారు.

### వోకల్ ఫర్ లోకల్ నినాదంతో చేనేత ఉత్పత్తులకు ప్రచారం

వోకల్ ఫర్ లోకల్ నినాదంతో చేనేత ఉత్పత్తులకు ప్రచారం కల్పిస్తున్న మోదీ ప్రభుత్వం నేతన్నలకు అండగా ఉండడమే కాక ప్రధానమంత్రి మోదీ స్వయంగా వారంలో ఒకరోజు తప్పకుండా చేనేత వస్త్రాలు ధరిస్తారని పేర్కొన్నారు. విజయ సంకల్ప యాత్రలో భాగంగా నేడు నారాయణ పేటలో నేతన్నలను కలిసి ఆయన మాట్లాడారు.. నారాయణ పేటలో చీరలు నేస్తున్న నేతన్నలతో పాటుగా కాసేపు మగ్గం నేసి, అక్కడి నేతన్నలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, నేతన్నలను ఆదుకునేందుకు మోదీ పలు పథకాలను ప్రవేవపెట్టారని,వాటిని వినియోగించుకోవాలని కోరారు.

### మేడారం జాతర..శుభాకాంక్షలు తెలిపిన కేంద్ర మంత్రి

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ, తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిగాంచిన 'సమ్మక్క సారక్క మేడారం జాతర' ప్రారంభం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. ఈ జాతర భారతీయ సంస్కృతి, విలువలు, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తుందని అభివర్ణించారు. సమ్మక్క, సారక్కల జీవితాలు, స్ఫూర్తిదాయకం, అన్యాయాలకు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా వారు సాగించిన పోరాటం నేటికీ ఆదర్శంగా నిలుస్తుంది అని శుభాకాంక్షల సందేశంలో పేర్కొన్నారు.

## సంపాదకీయం

**గురువారం 22-02-2024**

# రైతు పంటకు మద్దతు ఇవ్వరా!

'ఢిల్లీ చలో' మార్చ్ ప్రధాన డిమాండ్‌లలో ఒకటి కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)పై చట్టపరమైన హామీ. ఎంఎస్పీకి హామీ ఇవ్వడం వల్ల ఆర్థిక వ్యయం పెరుగుతుందని ప్రజలను గందరగోళానికి గురిచేయడానికి మీడియా ఆధారిత కథనాలకు ప్రభుత్వం ఆజ్యం పోస్తోంది. ఏడాదిపాటు సాగిన కిసాన్ ఆందోళనలో అప్పుడు నిరసన తెలిపిన రైతులు చేసిన ప్రధాన డిమాండ్లలో మొదటిది మూడు వ్యవసాయ సంస్కరణ చట్టాలను రద్దు చేయడం. రెండోది ఎంఎస్పీపై నియంత్రణ హామీ. మోడీ ప్రభుత్వం చివరికి మొదటిదానికి అంగీకరించింది, రెండోదానికి ఎప్పుడూ కట్టుబడి లేదు.ఎంఎస్పీని చట్టబద్ధం చేయడానికి రెండు మార్గాలున్నాయి. మొదటిది ఎంఎస్పీ చెల్లించాలని ప్రైవేటు కొనుగోలుదారులపై ఒత్తిడి చేయడం. దాంతో మండీ వేలంలో బిడ్డింగ్‌కు ఫ్లోర్ ప్రైస్‌గా కూడా ఎంఎస్పీ పని చేస్తుంది. ఇప్పటివరకు ప్రభుత్వం ప్రకటించిన ఎంఎస్పీని చెల్లించడానికి నిర్బంధం ఏ పంటకూ లేదు.రెండో మార్గం, ప్రభుత్వ రైతులు పండించే మొత్తం పంటను ఎంఎస్పీ ప్రకారం కొనుగోలు చేయడం. సామాజిక సంక్షేమం, వ్యవసాయ సబ్సిడీలు, ఇతర ముఖ్యమైన పథకాలు మాదిరి ఇది కూడా రైతులకు ప్రయోజనకరమే. 2019-20లో ఆందోళనకు ముందు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, నేషనల్ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) వంటి ప్రభుత్వ సంస్థలు 38.99 మెట్రిక్ టన్నుల గోధుమలను ఎంఎస్‌పీ ప్రకారం కొనుగోలు చేశాయి. 105.23 లక్షల బేళ్ల పత్తి (ఎంఎస్పీ విలువ రూ.28,202 కోట్లు), 2.1 మెట్రిక్ టన్నుల టన్నుల శనగలు (రూ.10,238 కోట్లు), 0.7 మెట్రిక్ టన్నుల టన్నుల కందిపప్పు (రూ.4,176 కోట్లు), వేరుశనగ (రూ.3,614 కోట్లు)లను కొనుగోలు చేశాయి.ఎంఎస్పీ హామీ వల్ల ప్రభుత్వానికి రూ.17 లక్షల కోట్ల భారం పడుతుందన్న మోదీ ప్రభుత్వ అంచనా తప్పు. నిర్దేశిత పథకం లేదా ధరల స్థిరీకరణ నిధిలో భాగంగా ఎంఎస్పీని చెల్లించేందుకు ప్రభుత్వానికి వాస్తవ వ్యయం రూ.50,000 కోట్లకు మించకపోవచ్చు. 2019-20లో ఉత్పత్తి అయిన 23 రకాల పంటల మొత్తం ఎంఎస్పీ విలువ సుమారు రూ.10.78 లక్షల కోట్లు. అయితే ఈ ఉత్పత్తులన్నీ మార్కెటింగ్ కావు. రైతులు దానిలో కొంత స్వీయ వినియోగం కోసం, తదుపరి సీజను విత్తనం కోసం నిల్వ చేసుకుంటారు.వివిధ పంటల మార్కెట్ మిగులు నిష్పత్తి రాగులకు 50%, జొన్నలకు 65-70%, గోధుమలకు 75%, వరికి 80%, చెరకు 85%, పప్పుధాన్యాలకు 90%, పత్తి, జనపనార, సోయాబీన్, పొద్దుతిరుగుడు పంటలకు 95 అంచనాలు ఉన్నాయి. సగటున 75 శాతం తీసుకుంటే రూ.8 లక్షల కోట్లకు పైగా ఆదాయం సమకూరుతుంది. ఇది రైతులు వాస్తవంగా విక్రయించే మార్కెట్ చేయదగిన మిగులు. అయితే ఇప్పటికే వరి, గోధుమలు, పత్తి, పప్పుధాన్యాలు, నూనెగింజలు మొదలైన వాటిని ఎంఎస్పీకి కొనుగోలు చేస్తున్నందున, మిగిలిన వాటికి ఎమ్మెస్పీ చెల్లింపునకు ప్రభుత్వం అదనపు ఆర్థిక వ్యయాన్ని పొందాల్సిన అవసరం లేదు.భారతీయ నగరాల్లో పంటల రిటైల్ మార్కెటింగ్‌లో కనిపించే మధ్యతరగతి లాభదాయక సాంకేతికత కారణంగా, పంటలు, కూరగాయలు లేదా మిగిలిన ఉత్పత్తులను విక్రయించే 'అధిక ధర'లో రైతులకు సరైన వాటా లభించడం లేదు. పెరుగుతున్న పట్టణ పట్టణ పక్షపాతం, పెరుగుతున్న మధ్యతరగతి ఆదాయ సమూహాలు, సంపన్న వర్గాల మధ్య చెల్లించడానికి అధిక సుముఖత రైతు సంక్షేమాన్ని పణంగా పెట్టి వ్యవసాయ వస్తువులను మధ్యతరగతి (మధ్యవర్తి)కి లాభసాటిగా చేయడానికి. అందుకే గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు ఎస్పీతో ఎక్కువ ధర ఆధారిత రక్షణ అవసరం.తప్పుడు బడ్జెట్ వ్యూహాలు, ప్రభుత్వం నిశ్శబ్ద ఆర్థిక సంక్షోభం కారణంగా ఎంఎస్పీ వంటి అంశాల్లో రైతులను ఆదుకోవడానికి మోదీ ప్రభుత్వానికి ఆసక్తి చూపింది. కేంద్రాలలో వ్యవసాయ ఆధారిత సబ్సిడీలకు, అవసరమైన వ్యయానికి ఆర్థిక ప్రాధాన్యత కొరవడింది. వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాలకు మొత్తం కేటాయింపుల్లో 2022-23లో వాస్తవ వ్యయంతో 22.3 క్షీణత, 2023-24 శాతం సవరించిన బడ్జెట్‌తో 6 శాతం క్షీణత నమోదైంది.మోడీ ప్రభుత్వం వరుసగా పదోసారి రైతు వ్యతిరేక బడ్జెట్‌ను ఆమోదించిందని ఇటీవలి మధ్యంతర కేంద్ర బడ్జెట్ తర్వాత అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) విమర్శించింది. స్వామినాథన్ చెప్పిన సీ2ం50% అంచనాల ప్రకారం కనీస మద్దతు ధరలు కల్పించాలన్న రైతుల చిరకాల డిమాండ్ సాకారమయ్యేలా కేటాయింపులు లేవని ఐకేఎస్ వ్యాఖ్యానించింది. 2024-25లో సబ్సిడీ సబ్సిడీకి కేటాయింపులు 2022-23 వాస్తవ వ్యయం కంటే రూ.87,218 కోట్లు తక్కువ. ఆహార సబ్సిడీకి 2022-23లో వాస్తవ వ్యయం కంటే రూ.67,552 కోట్లు తక్కువగా కేటాయించారు. రైతులు, గ్రామీణ భారతం పట్ల ఆర్థిక ప్రాధాన్యత లేకపోవడమే కాకుండా తన ఆర్థిక విధానంలో ప్రైవేటు రంగాన్ని మోదీ ప్రభుత్వం ఎలా ప్రోత్సహిస్తుందో ఈ స్థూల ఆర్థిక స్థితి ద్వారా తెలుస్తుంది. రైతు సంక్షేమం, ఆర్థిక శ్రేయస్సును పణంగా పెట్టి వ్యవసాయాన్ని కార్పొరేటీకరణ దిశగా ప్రోత్సహించే వ్యూహాన్ని అవలంభించడానికి సిద్ధంగా ఉన్నట్లు స్పష్టమవుతోంది.

# ఆచరణ బాటలో ఉమ్మడి పౌరస్మృతి




న్యూఢిల్లీ,ఏదిఏమైనా ఉమ్మడి పౌరస్మృతి అనే దానిని మన దేశంలో అమలు చేయాలి అనేది బిజెపి చిరకాల వాంఛ. దానిని సాకరమయ్యే దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయి. బిజెపి ఎంతో కాలంగా కలలు కంటున్న ముఖ్యమైన లక్ష్యాలను గత పదేళ్ళలో చాలా వరకు నెరవేర్చుకో గలిగింది. ముఖ్యంగా ఇటీవల అయోధ్యలో రామాలయం నిర్మాణం పూర్తికావడంతో బిజెపి మంచి జోరుమీద ఉంది. ఇప్పటికే కశ్మీర్‌కి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే రాజ్యాంగంలో 370 అధికరణాన్ని మోడీ ప్రభుత్వం రద్దు చేసి ఘన విజయం సాధించింది. ఇప్పుడు ఉత్తరాఖండ్‌లోని బిజెపి ప్రభుత్వం ఉమ్మడి పౌరస్మృతిని ఆమోదిస్తూ ఉమ్మడి అసెంబ్లీ తీర్మానం చేసింది.ఈ పౌరస్మృతిని ఆమోదించిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ చరిత్రను సృష్టించింది. ఈ చట్టం ద్వారా స్త్రీ, పురుష భేదం లేకుండా అందరూ సమానులేనని రుజువు చేయడమే ఉమ్మడి పౌరస్మృతి లక్ష్యం అని ప్రకటించారు.మానవ జీవన ప్రయాణంలో కుటుంబ జీవితం ఒక ప్రధాన ఘట్టం. దానిలో వివాహం, విడాకులు, దత్తత మొదలైన పౌరజీవితాన్ని ప్రభావితం చేసే వ్యవహారాలలో ఈ ఉమ్మడి పౌరస్మృతి అనే చట్టం కీలకం కానున్నది. ఇప్పటికే ఈ తరహా చట్టాన్ని అమలు చేసేందుకు అసోం, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ప్రత్యేక ఆసక్తిని చూపిస్తున్నాయి. ఇవి బిజెపి పాలిత రాష్ట్రాలుగా ఉండటంతోపాటు కేంద్ర ప్రభుత్వం కూడా బిజెపి ఆధీనంలో ఉంది కనుక దీనిని అమలు చేయడంలో పెద్దగా ఆటంకాలు అంటూ ఏమీ ఎదురుకావు. ఈ చట్టం ప్రకారం సహజీవనం సాగిస్తున్న జంటలుకూడా తమ బంధాన్ని చేర్చుకోవాలి అనే నిబంధనను ఈచట్టంలో చేర్చారు. ఒకవేళ ఎవరైనా అలా చేయించుకోకపోతే వారు చట్టం ప్రకారం శిక్షార్హులు అవుతారు. మూడుపాటు సహజీవనం చేసిన జంట తమ డిక్లరేషన్ తప్పక ఇవ్వాల్సిందే. లేకపోతే వారికి మూడు నెలలు జైలు శిక్షపడుతుంది.ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఆమోదించిన ఈ బిల్లులో గిరిజనులకు మాత్రం మినహాయింపు ఇచ్చారు. ఈ సహజీవనం చేసుకున్న వారికి పుట్టిన పిల్లలకు, వారి సంతానానికి సమాన హక్కులు ఉంటాయి. ఈ చట్టం ద్వారా మహిళలకు రక్షణ లభిస్తుంది. ఇంతకు ముందు 'గోవా' ప్రాంతం పోర్చుగీస్ పాలనలో ఉన్నప్పుడు ఇలాంటి చట్టం అమలులో ఉండేది.ఈ చట్టం అమలైతే బాల్యవివాహాలు రద్దు అవుతాయి. ఇప్పటికే అరేబియా, ఇండోనేషియా, జర్మనీ, జపాన్, మొదలైన దేశాల్లో కూడా ఇలాంటి చట్టం అమలులో ఉంది. ఈ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత మహిళలకు పూర్తి భద్రత లభిస్తుంది. ముఖ్యంగా సహజీవనం పేరుతో జరిగే మోసాలకు పరిష్కారం లభిస్తుంది. పాశ్చాత్య దేశాల ప్రభావంతో వివాహం కాకుండానే ప్రస్తుతం ఇష్టపూర్వకంగా సహజీవనం చేయడం కలతలు, విభేధాలు రాగానే వెంటనే విడిపోయి, ఎవరికి వారు స్వతంత్రంగా బతకటం మామూలైపోయింది. ఈ నేపథ్యంలో మహిళలు ఎక్కువగా నలిగిపోతున్నది వారికి కలిగిన సంతానం. సమాజపరంగా అనేక అవమానాలను వారు ఎదుర్కొంటున్నారు.ఈ కష్టకాలంలో వారికి ఏ విధమైన రక్షణ లేదా, తమ కుటుంబ బంధుమిత్రుల నుండి ఆదరణగానీ వారికి దొరకటం లేదు. ఇలాంటి సమస్యలతో సతమతమయ్యే మహిళలకు ఈ చట్టం రక్షణ కవచంలా పని చేస్తుంది. అలాగే ముస్లిం సమాజంలో ఉన్న మహిళలు 'త్రిపుల్ తలాక్'తో అనేక వివాదాలను ఎదుర్కొంటున్నారు.అందువల్ల 'త్రిపుల్ తలాక్' చట్టం రద్దు చేయటం ద్వారా మహిళల పట్ల వివక్ష లేకుండా చేశారు. ముస్లిం సంప్రదాయంలో ఇది భాగమంటూ చాలా కాలం దీనిని ఇస్లాం మతపెద్దలు కొందరు, లౌకికవాదుల పేరుతో కొందరు చాలా కాలం అడ్డుకున్నారు. అయితే, ఇది పూర్తిగా మతపరమైన సమస్య మాత్రమే కాదు మొత్తంగా ముస్లిం మహిళల అందరి సామాజిక సమస్య. ఇంతకాలం ఈ 'త్రిపుల్ తలాక్' అనేది పురుషులకు మాత్రమే ప్రయోజనకరంగా ఉండేది. ఎలాంటి లింగ వివక్షత ఉండరాదు అని ఇప్పటికే అనేక మహిళా సంక్షేమ సంఘాలు దశాబ్దాలుగా దేశవిదేశాలలో పోరాటాలు చేశారు.అందుకే ముస్లిం మహిళలకు రక్షణ కల్పించే ఉద్దేశంతో 'త్రిపుల్ తలాక్'ను రద్దు చేస్తున్నామని భారత ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంటులో పేర్కొన్నారు. 'ఉమ్మడి పౌర స్మృతి' ని చాలా కాలం అనేక కారణాలతో ఆచరణ సాధ్యం కాకుండా అడ్డుకున్నారు. ఇప్పటికీ కొంతమంది అడ్డుకుంటున్నారు. దీని వల్ల మహిళలు నష్టపోతున్నారు. సమాన అవకాశాలు, హక్కులను కోల్పోతున్నారు. మహిళలకు ఉద్యోగాల్లో, విశ్వవిద్యాలయాల్లో, విద్యా సంస్థల్లో ఇప్పటికే సమాన అవకాశాలు ఉన్నాయి. వీటిని ఇంకా విస్తృత పరిచేందుకు 'ఉమ్మడి పౌరస్మృతి' ఎంతో ఉపయోగపడుతుంది. ఉత్తరాఖండ్‌లో 2022 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఉమ్మడి పౌరస్మృతిపై ప్రజలకు వాగ్దానం చేసింది. రెండోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి 'పుష్కర్ సింగ్ దామి' ఈ బిల్లు అమలు సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు సుప్రీం కోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి రంజనా పి.దేశాయ్ తరపున ఒక కమిటీని నియమించారు. ఈ కమిటీ రెండేళ్ళు పాటు కసరత్తు చేసింది. సంబంధిత వర్గాలతో అనేక సార్లు చర్చల తర్వాత ఆ కమిటీ తన నిపుణులను ప్రభుత్వానికి అందజేసింది.ఈ ఆరోగ్యాల్లో కుల, మతాలతో నిమిత్తం లేకుండా మహిళలందరికీ ఒకే తరహా చట్టాలు వర్తిస్తాయి. ఆస్తి, వారసత్వ చట్టాల్లో కూడా సమానత్వ హక్కు ఉంటుంది. లోక్‌సభ ఎన్నికల ముందు ఉత్తరాఖండ్‌లో బిజెపి ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకురావడంతో తమ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే, దేశమంతటా చట్టాలు వస్తామని ఎన్నికల ప్రచారంలో బిజెపి నాయకులు వాగ్దానం చేయాలని నిర్ణయించుకున్నారు. రాజ్యసభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రసంగంలో తమ పార్టీకి దరిదాపుల్లోకి కూడా కాంగ్రెస్ చేరుకోలేదు అనే భరోసాతో ఉన్నారు.అందుకు తగినట్లుగానే 'ఇండియా' కూటమి కూడా బలహీనపడుతుంది. వారిలో ఐక్యత లోపించింది. ప్రజా సమస్యలపై 'కామన్ ఎజెండా'ను ఇంకా రూపొందించుకోలేదు. కీలక నేతలు యుద్ధానికి ముందే రణక్షేత్రం నుండి తప్పుకుంటున్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలన్నింటి లోక్ సభ ఎన్నికల లోపు ఈ చట్టాన్ని తీసుకుని వచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ చట్టాన్ని తీసుకుని వచ్చేందుకు కమలనాథులు ఉత్సాహంతో ముందుకు సాగుతున్నారు. దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు, హక్కులు కల్పించటమే ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం. ఇతర రాష్ట్రాలు కూడా ఈ చట్టాన్ని తెచ్చేందుకు ఆసక్తి చూపుతున్నాయి.

# మేడారంలో భారీగా తరలివస్తున్న భక్తులు



ములుగు, సమ్మక్క, సారలమ్మ జాతర బుధవారం ప్రారంభం కానున్న నేపథ్యంలో.. వనదేవరుడు, సమ్మక్క భర్త పగిడిద్దరాజును, ఆయన తనయుడు జంపన్నను మంగళవారం మేడారం తీసుకెళ్లేందుకు పూజారులు ఏర్పాట్లు చేశారు. గిరిజన సంప్రదాయాలు, శివసత్తుల పూనకాల మధ్య మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్లలోని దేవాలయం నుంచి పగిడిద్దరాజును, ములుగు జిల్లా కన్నెపల్లి నుంచి జంపన్నను మేడారం తీసుకెళ్లనున్నారు. బుధవారం నాడు కన్నెపల్లి నుంచి సారలమ్మను గద్దె పైకి తీసుకురానున్న నేపథ్యంలో... అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. అమ్మవార్లకు తులాభరంతో బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అదే విధంగా వడిబియ్యం, చీర, సారెతో పూజలు చేశారు.భక్తులు పూనకాలతో పరవశిస్తు అమ్మవార్ల దీవెనల కోసం గద్దెల వద్దకు చేరుకుంటున్నారు మేడారం జనసందోహంతో ఆధ్యాత్మిక భక్తి భావనతో పులకించి పోతోంది. మహబూబాబాద్ జిల్లాలోని గంగారం మండలం పూనుగొండ్లలో పగిడిద్దరాజు గుడిలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం పగిడిద్దరాజు మేడారం బయలుదేరారు. పగిడిద్దరాజును తీసుకుని కోయ పూజారులు అటవీ మార్గంలో కాలినడకన మేడారంకు బయలుదేరి వెళ్లనున్నారు. రాత్రికి పగిడిద్దరాజు మేడారంకు రానున్నారు. తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన సమ్మక్క - సారలమ్మ మేడారం జాతర ఈనెల 21 నుంచి నాలుగు రోజుల పాటు ఘనంగా జరగనుంది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో రెండేళ్లకోసారి జరుగుతుంది. జాతరకు ఒకరోజు ముందే పగిడిద్దరాజును మేడారంకు తీసుకువస్తారు. అనంతరం సారలమ్మ, గోవిందరాజును గ్దదెకు తీసుకువస్తారు. ఫిబ్రవరి 22న సమ్మక్క దేవతను గద్దెకు తీసుకువస్తారు. ఫిబ్రవరి 23న భక్తులు మొక్కులు తీర్చుకుంటారు. ఫిబ్రవరి 24న దేవతల వనప్రవేశం ఉండగా... ఫిబ్రవరి 28వ జాతర పూజలు ముగింపు కార్యక్రమాలు ఉంటాయి.మంగళవారం ఉదయం పూనుగొండ్ల సమీపంలోని దేవుడి గుట్ట నుంచి పగిడిద్దరాజును తీసుకొచ్చి దేవాలయంలో ప్రతిష్ఠిస్తారు. శాంతి పూజా కార్యక్రమాల అనంతరం పెన్క వంశీయులు పడగ రూపంలో పగిడిద్దరాజును పెళ్లికొడుకుగా సిద్ధం చేసారు. ఆ పడగ రూపాన్ని గ్రామంలో ఊరేగించిన అనంతరం పూనుగొండ్ల అడవుల నుంచి మేడారానికి కాలినడకన తీసుకెళ్లే కార్యక్రమం మొదలు పెట్టారు. పూజారి జగ్గారావుతోపాటు మరో పదిమంది పూజారులు, పలువురు భక్తులు పగడిద్దరాజు వెంట బయలు దేరుతారు. మధ్యలో గోవిందరావుపేట మండలం కర్లపల్లి లక్ష్మీపురం లోని పెన్క వంశీయుల వద్ద మంగళవారం రాత్రి విడిది కల్పిస్తారు. బుధవారం ఉదయాన్నే బయలుదేరి రాత్రి సారలమ్మ చేరుకునే సమయానికి పగిడిద్దరాజును మేడారం గద్దెకు చేరుస్తామని ప్రధాన పూజారులు చెప్పారు. సమ్మక్క తనయుడు, సారలమ్మ సోదరుడైన జంపన్నను కన్నెపల్లి నుంచి పోలెబోయిన వంశస్థులు మేడారం తీసుకు రానున్నారు. పూజారి పోలెబోయిన సత్యం ఆయన కుటుంబ సభ్యులు, గ్రామస్థులు మంగళవారం సాయంత్రం 5 గంటలకు కన్నెపల్లి నుంచి బయలుదేరి రాత్రి 7 గంటలకు మేడారానికి చేరుకుంటారు. ఆ వెంటనే లక్షల మంది భక్తుల మధ్య జంపన్నను గద్దెపై ప్రతిష్ఠిస్తారు. మహాజాతరకు తెలంగాణ నుంచే కాకుండా ఏపీ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాలనుంచి లక్షలాదిగా వచ్చే భక్తులతో మేడారం కుంభమేలాను తలపిస్తుంది. నాలుగు రోజులపాటు గిరిజన సంప్రదాయాల ప్రకారం దీనిని నిర్వహిస్తారు. ఈనెల 21న కన్నెపల్లి నుంచి సారలమ్మను, ఏటూరునాగారం మండలం కొండాయి నుంచి గోవిందరాజులను పూజారులు తీసుకొచ్చి గ్దదెలపై ప్రతిష్ఠిస్తారు. దీంతో తొలిరోజు ఘట్టం పూర్తవుతుంది. 22న కీలక ఘట్టమైన సమ్మక్కను చిలుకలగుట్ట మీద నుంచి తీసుకొచ్చి గ్దదెపై ప్రతిష్ఠిస్తారు. కుంకుమ భరిణె రూపంలో ఉన్న సమ్మక్క ఆగమనాన్ని చూసి భక్తులు పులకించిపోతారు. పోలీసులు, జిల్లా అధికారుల సమక్షంలో గాల్లోకి కాల్పులు జరిపి ఘన స్వాగతం పలుకుతారు. 23న సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు, జంపన్న గ్దదెలపై కొలువై భక్తులకు దర్శనమిస్తారు. 24న దేవతల వనప్రవేశం ఉంటుంది.

## ఎన్నికల తరువాత పరిస్థితి ఏమిటి?

అమరావతి,ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమితులయ్యాక, తెలంగాణ కోడలి అవతారం నుంచి వైఎస్ కూతురి అవతారంలోకి మారారు వైఎస్ షర్మిల. కాంగ్రెస్ నేతగా కన్నా, జగనన్న సోదరిగా ఎక్కువ ప్రసంగాలు ఇస్తున్నారు. కుటుంబ గొడవలు అన్నీ రోడ్డు మీదకు తెచ్చారు. జనాలకు క్లారిటీ షర్మిలనే ఇచ్చారు. ఆస్తి గొడవల నేపథ్యంలో అన్న చె÷-లలెలు చెరో వైపు వున్నారని. కానీ ఇక్కడ ఆడబిడ్డ అయినా కూడా షర్మిలకు ఎందుకో రావాల్సిన సింపతీ రావడం లేదు. బహుశా ఆమె తనంతట తాను జనాల్లోకి వచ్చి, రాజకీయాలు మాట్లాడకుండా, అన్న తనకు అన్యాయం చేసారు అని మొరపెట్టుకుని వుంటే అది వేరేగా వుండేది.జగన్ ను జైల్లో పెట్టిన కాంగ్రెస్ లో చేరి, అన్న పాలన మీద రాళ్లేయడం వల్ల షర్మిల అనుకున్న లక్ష్యాన్ని చేరలేకపోతున్నారు. మొదటి మూడు రొజుల్లో జరిగిన హడావుడి రాను రాను పర్సనల్ గొడవగా మారిపోయింది. షర్మిల స్పీచ్ లు జనాలు తప్పట్లు కొట్టడంతో సరిపోతోంది. ఒక్క నాయకుడు షర్మిలను నమ్ముకుని కాంగ్రెస్ లో చేరింది లేదు. వైకాపా వదిలితే తేదేపాలో చేరుతున్నారు, భాజపాలో చేరుతున్నారు తప్ప కాంగ్రెస్ లో కాదు. సరే ఎన్నికలు వస్తాయి. షర్మిలను తోడు తీసుకుని చంద్రబాబు యుద్ధం చేసి జగన్ మీద గెలవచ్చు. గెలవకపోవచ్చు. గెలవకపోతే ఇక కాంగ్రెస్ పార్టీ అనేది మళ్లీ జనాలు మరిచిపోతారు. షర్మిల రాకముందు ఎలా వుందో అలా అయిపోతుంది. అప్పుడు షర్మిల పరిస్థితి ఏమిటి? లేదూ చంద్రబాబు గెలిచారు అనుకుందాం. అప్పుడు మాత్రం షర్మిల చేసేది ఏముంటుంది? వైకాపాలో మిగిలినవారు ఏమన్నా నేరుగా వెళ్లి కాంగ్రెస్ లో కలిసిపోతారా? కాదు కదా? మరింక అప్పుడు మాత్రం షర్మిల చేసేది ఏముంటుంది? నా వల్లే కేసీఆర్ ఓడారు అని తెలంగాణలో చెప్పుకున్నట్లు ఆంధ్రలో కూడా ఒకటి రెండు సార్లు చెప్పడానికి మినహా మరెందుకు వుండదు.

# ఆందోళన కలిగిస్తున్న ఆత్మహత్యలు

సూర్యాపేట, రాష్ట్రంలో విద్యార్థినుల ఆత్మహత్యలు ఆందోళన కలిగిస్తున్నాయని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రభుత్వం వీటిని సీరియస్‌గా తీసుకొని తక్షణమే సమీక్ష నిర్వహించాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఇమాంపేట గురుకుల పాఠశాల విద్యార్థిని అస్మిత కుటుంబాన్ని మంగళవారం వారి స్వగ్రామమైన మోతె మండలం బురకచర్లలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇప్పటివరకు విద్యాశాఖ, సాంఘిక సంక్షేమ శాఖకు మంత్రే లేరని విమర్శించారు. హాస్టల్స్ నిర్వహణలో పర్యవేక్షణ లోపం కనిపిస్తుందన్నారు. ప్రతి హాస్టల్‌లో ఫ్రెండ్లీ నేచర్ కల్పించాలని కవిత సూచించారు. ప్రతి హాస్టల్‌లో సైకాలజిస్టులను ఏర్పాటు చేసి విద్యార్థుల్లో మనోధైర్యాన్ని కల్పిం చాలని పేర్కొన్నారు. ఎలాంటి ఒత్తిడి నైనా తట్టుకునేలా విద్యార్థులను తయారు చేయాలని చెప్పారు. అస్మిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రులు కూడా పరీక్షల సమయంలో విద్యార్థులపై ఒత్తిడి పెట్టవద్దని కోరారు. ఆత్మహత్యలపై ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ వెంటనే సమీక్ష నిర్వహించి ఆత్మహత్యల నివారణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. కవిత వెంట ఎంపీ లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# పోరుబాటే...

చండీగఢ్ : పంటలకు కనీస మద్దతు ధరలపై కేంద్ర ప్రభుత్వ కొత్త ప్రతిపాదనను రైతులు సోమవారం రాత్రి తిరస్కరించారు. ఎటువంటి స్పష్టత లేని ఈ ప్రతిపాదన, ప్రత్యేకించి ఎంఎస్‌పిపై తాత్కాలిక ఐదేళ్ల భద్రత వంటి ప్రతిపాదనలు తమకు సమ్మతం కాదని రైతుల నేతలు ప్రకటించారు. తమ ప్రయోజనాలకు అనుగుణంగా లేని ఈ ప్రతిపాదనను తోసిపుచ్చుతున్నట్లు తెలిపిన రైతులు తమ ఆందోళన సాగుతుందని, ఈ నెల 21వ తేదీన ఢిల్లీలో ప్రారంభోత్సవం ప్రకటించారు.కేవలం పప్పులు, మొక్కజొన్నలు, పత్తికి ఎంఎస్‌పితో కేంద్రం చేతులు దులిపేసుకుంటే సరిపోదని, తాము మొత్తం 23 రకాల పంటలకు మద్దతు ధరలను కోరుతున్నామని , రైతులతో కాంట్రాక్టు ప్రతిపాదనలు ఎందుకు? అని ప్రశ్నించారు. కేంద్రంతో చర్చల ప్రక్రియతో నేరుగా సంబంధం లేకుండా ఉన్న రైతుల సంఘాల ఏకీకృత సంఘం సం యుక్త్ కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) ప్రతినిధులు సోమవారం సాయంత్రం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. రైతుల ప్రధాన డిమాండ్ కేవలం పంటలన్నింటికి మద్దతు ధరలు, దీనికి చట్టబద్ధత అని, దీనిని పక్కదోవ పట్టించేందుకే కేంద్రం ఇప్పుడు ఈ కొత్త ప్రతిపాదనలు చేసిందని ఎస్‌కెఎం నేతలు ప్రకటించారు. తాము కేంద్రానికి వ్యతిరేకం కాదని, అయితే తమ డిమాండ్లకు అంగీకారం కీలకం అని తెలిపారు. బుధవారం తమ ఢిల్లీ యాత్ర సాగుతుంది. కేంద్రం చెపుతున్న ఐదు పంటలతో పాటు మొత్తం 23 పంటలకు ఎంఎస్‌పి కల్పించాలని. అయినా 2014 లోక్‌సభ ఎన్నికలకు ముందు బిజెపి మేనిఫెస్టోలో బిజెపి దీనిని తమ గ్యారంటీగా పేర్కొందని నేతలు గుర్తు చేశారు.స్వామినాథన్ కమీషన్ నివేదికలోని కనీస మద్దతు ధర మూలా సి2 ప్లస్ 50 శాతం ఎంఎస్‌పిగా ఉండాలని డిమాండ్ చేశారు. ఇప్పుడున్న %జు%2 ప్లస్ ఎఫ్ఎల్ ప్లస్ 50 పద్ధతి కాదని స్పష్టం చేశారు. పంటసాగు పెట్టుబడి వ్యయం ,భూమికౌలు రేటు ఇతరత్రా వస్తువులను తీసుకుని రైతులకు ఆదాయంలో భాగం ఉండాలనేదే కీలక అంశమని రైతులు తెలిపారు. మంత్రి ఇతర మంత్రుల బృందం చర్చలలో చిత్తశుద్ధి లేదని, ఇప్పటికీ వీరికి రైతుల సమస్యల పరిష్కారంపై నిజాయితీగా కన్పించడం లేదని తెలిపారు. ప్రభుత్వం ఇకనైనా తమ డిమాండ్ల తీర్చాల్సి ఉంటుంది. అంతకుముందు పప్పు ధాన్యాలు, మొక్క జొన్న, పత్తి వంటి పంటలను ప్రభుత్వ సంస్థల కనీస మద్దతు ధరకు(ఎంఎస్) కొనుగోలు చేయడంపై ప్రభుత్వం చేసిన ప్రతిపాదనపై రైతులు చర్చిస్తారని రైతు నాయకుడు శర్వన్ సింగ్ పంధేర్ సోమవారం స్పష్టం చేశారు. అయితే పంటలకు కనీస మద్దతు ధరకు సంబంధించిన చట్టబద్ధత కల్పించాలన్న డిమాండుపై వెనక్కు తగ్గేది లేదని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర మంత్రుల బృందానికి రైతుల నాయకులకు మధ్య ఆదివారం చర్చలు జరిగిన నేపథ్యంలో పంధేర్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. తమ డిమాడ్ సాధన కోసం ఛలో ఢిల్లీ యాత్రను చేపట్టిన వేలాది మంది రైతులు పంజాబ్-హర్యానా సరిహద్దుల వద్ద మకాం వేసి ఉన్నారు. శంభూ సరిహద్దు వద్ద సోమవారం విలేకరులతో మాట్లాడిన పంధేర్ కేంద్రం చేసిన ప్రతిపాదనలపై రైతులు చర్చిస్తారని తెలిపారు. పంటలకు చట్టబద్ధంగా భరోసా కల్పించే కనీస మద్దతు ధర డిమాండు నుంచి రైతులు వెనక్కు తగ్గేది లేదని ఆయన స్పష్టం చేశారు. గుండెపోటుతో ఒక రైతు మరణించిన ఖనోరి సరిహద్దు పాయింట్ వద్ద రైతులు వెళుతున్నారని ఆయన చెప్పారు. ఖనోరి సరిహద్దుల వద్ద నిరసన తెలుపుతున్న రైతులలో ఒకరైన 72 ఏళ్ల వృద్ధుడొకరు ఆదివారం గుండెపోటుతో మరనించారు. కొద్ది రోజుల ముందు శంభూ సరిహద్దు పాయింట్ వద్ద 63 ఏళ్ల రైతు గుండెపోటుతో మరణించారు. కాగా..ఆదివారం కేంద్ర ప్రభుత్వం వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్, వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి అర్జున్ ముండా, హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ చండీగఢ్‌లో రైతు నాయకులతో నాలుగో విడత చర్చలు జరిగాయి.ఎంఎస్‌పికి చట్టబద్ధతతోపాటు స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల అమలు, రైతులకు, రైతు కూలీలకు పెన్షన్, రైతు రుణాల మాఫీ, విద్యుత్ ఛార్జీలను పెంచకూడదు. రైతులపై నమోదు చేసిన పోలీసు కేసుల ఉపసంహరణ, 2021 లంపూర్ ఖేరీ హింసాకాండ బాధితులకు న్యాయం చేయడం, 2013 నాటి భూ సేకరణ చట్టం పునరుద్ధరణ, 2020-21రైతు ఆందోళనలో మరణించిన రైతుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతులతో సమావేశం అనంతరం కేంద్ర మంత్రి గోయల్ విలేకరులతో జాతీయ సహకార వినియోగదారుల సమాఖ్య(ఎన్‌సిఎఫ్), జావియ వ్యవసాయ సహకార మార్కెటింగ్ సమాఖ్య(నాఫెడ్) సహకార సొసైటీలు కందిపప్పు, మినపప్పు, పెసరపప్పు లేదా జొన్నలు వంటి పంటలను వచ్చే ఐదేళ్ల వరకు ఎంఎస్‌పికి కొనుగోలు చేసేందుకు రైతుల ఒప్పందం కుదుర్చుకుంటామని తెలిపారు. కొనుగోలు పరిమాణంపై ఎటువంటి పరిమితి ఉండబోదని, ఒక పోర్టల్‌ను రూపొందించడం జరుగుతుందని ఆయన చెప్పారు. అంతేగాక రైతులతో ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత వారి పంటి పంటను భారత పత్తి కార్పొరేషన్(సిసిఐ) ఎంఎస్‌పిపై వచ్చే ఐదేళ్ల వరకు కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ ప్రతిపాదనపై రైతులతో సోమ, మంగళవారాలలో చర్చించిన తర్వాత భవిష్యత్ కార్యాచరణపై ఒక నిర్ణయం తీసుకుంటామని రైతు అనంతరం విలేకరులతో మాట్లాడారు. తమ ఇతర డిమాండ్లను కూడా ప్రభుత్వం పరిష్కరిస్తోందన్న ఆశాభావాన్ని పంధేర్ వ్యక్తం చేశారు. ప్రస్తుత రైతుల ఛలో డిమాండ్ ఢిల్లీ మాత్రను తాత్కాలికంగా నిలిపివేశామని, అన్ని పరిష్కరిస్తున్న పక్షంలో ఫిబ్రవరి 21న)బుధవారం) ఉదయం 11 గంటలకు ఛలీ ఢిల్లీని పునరుద్ధర యాత్ర చేస్తామని ఆయన చెప్పారు. అయితే రైతుల ఇతర డిమాండ్లపై గోయల్ సూచనలూ ఇవి విధానపరంగా తీసుకోవలసిన నిర్ణయాలని చెప్పారు. లోతుగా చర్చించకుండా వీటికి పరిష్కారం కనుగొనలేదు. ఎన్నికల తర్వాత డిమాండ్లపై చర్చలు కొనసాగుతాయని గోయల్ అన్నారు.

# జగజ్యోతి ఇంట్లో 65 లక్షల నగదు స్వాధీనం

హైదరాబాద్, మాసబ్‌ట్యాంక్‌లోని ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీరుగా పని చేస్తున్న జగ జ్యోతిని ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. ఆమెను కోర్టులో ప్రవేశపెట్టారు. జగ జ్యోతి రూ.84 వేల లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు సోమవారం దొరికిపోయిన సంగతి తెలిసిందే. అనంతరం ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ జగజ్యోతి ఇంట్లో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఇంట్లో ఎక్కడపడితే అక్కడ నగదు ఉన్నట్లుగా అధికారులు గుర్తించారు. అలా మొత్తం ఆమె ఇంట్లో రూ.65 లక్షల నగదుతో పాటు 4 కిలోల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లుగా అధికారులు తెలిపారు. జ్యోతి ఇంట్లో ఇంకా సోదాలు కొనసాగుతున్నట్లు అధికారులు చెప్పారు. మాసబ్‌ట్యాంక్‌లోని ట్రైబల్ వెల్ఫేర్ ఇంజినీరింగ్ ఆఫీస్‌లో జగజ్యోతి ఇంచార్జి సూపరింటెండెంట్ గా పని చేస్తున్నారు. ఓ బిల్డింగ్ కాంట్రాక్టర్ నుంచి రూ.84 వేలు లంచం తీసుకుంటూ సోమవారం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. ఆమె లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. అనంతరం పక్కా ప్రణాళికతో డబ్బు తీసుకుంటుండగా ఆమెను అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. అధికారులు పట్టుకున్న అనంతరం ఆమె కన్నీళ్లు పెట్టుకున్నారు. ఆమె కార్యాలయంతో పాటు ఇంట్లోనూ సోదాలు నిర్వహించారు. కొద్ది రోజుల క్రితమే నల్గొండ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన సంగతి తెలిసిందే. ఔషధాల టెండర్ కోసం వెంకన్న అనే వ్యాపారి నుంచి సూపరింటెండెంట్ లచ్చు నాయక్ డబ్బులు డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా.. పక్కా ఎ÷-లాన్ తో వెంకన్న నుంచి లచ్చు నాయక్ ఆయన నివాసంలో డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. వారం రోజుల క్రితం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్పేట తహసీల్దార్ ను సైతం ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. పట్టాదార్ పాస్ బుక్ జారీ చేసేందుకు ఓ వ్యక్తి నుంచి తహసీల్దార్ సత్యనారాయణ లంచం డిమాండ్ చేయగా.. బాధితుని ఫిర్యాదుతో పక్కా ప్రణాళికతో ఏసీబీ అధికారులు ఆ అధికారి పని పట్టారు. ఎమ్మార్వో డ్రైవర్ రూ.10 లక్షలు లంచం తీసుకుంటుండగా అదుపులోకి తీసుకున్నారు. ఎమ్మార్వో తీసుకోమంటేనే తాను డబ్బు తీసుకున్నట్లు డ్రైవర్ అంగీకరించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

# కుదిపేస్తున్న సందేశ్ ఖాళీ

న్యూఢిల్లీ,గత వారం రోజులుగా దేశంలో ముఖ్యంగా ఉత్తరాదిన పెను సంచలనంగా మారిన వ్యవహారం సందేష్ ఖాళీ.మన దక్షిణాది రాష్ట్రాల్లో ఈ వ్యవహారం పెద్దగా సంచలనం కాలేదు కానీ.. ఉత్తరాది సహా ఢిల్లీ వర్గాలు, సుప్రీంకోర్టు తీవ్ర సంచలనంగా మారింది. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్ అధికార పార్టీ తృణమూల్ కాంగ్రెస్ వర్సెస్, బీజేపీల మధ్య నిప్పులు రాజేసింది. అంతేకాదు.. ఒకవైపు మహిళా కమిషన్ చైర్ పర్సన్ సందర్శన... మరోవైపు.. పార్లమెంటు ఎథిక్స్ కమిటీ క్షేత్ర స్థాయి పర్యటన చేస్తోంది . సందేశ్ ఖాళీ.. ఇది పశ్చిమ బెంగాల్‌లోని 24 ఉత్తరపరగణాల జిల్లాలో ఉన్న ఓ మారు మూల ప్రాంతం. ఇక్కడ పెను వివాదం రాజుకుంది. అధికార పార్టీ తృణమూల్‌కు చెందిన కీలక నేత షాజహాన్ షేక్ అనుచరులు ఈ వ్యవహారం... గత వారం వెలుగు చూసింది. ఈ విషయం రాష్ట్రంలో ప్రచారంలోకి రావడంతో ప్రతిపక్ష బీజేపీ దీనిని సీరియస్‌గా తీసుకుంది. వెంటనే రాష్ట్ర బీజేపీ నాయకుడు, పార్లమెంటు సభ్యుడు సుకాంత మజుందార్.. ఘటనా నిల్వ వెళ్లే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఇటు తృణమూల్ కార్యకర్తలు, నాయకులు, అటు బీజేపీనేతలకు మధ్య తీవ్ర దుమారం రేగింది. వీరిని అదుపు చేసే క్రమంలో పోలీసులు లాఠీ చార్జిలు కూడా చేశారు. దీంతో ఎంపీ మజుందార్ తీవ్రంగా గాయపడ్డారు. ఇది మరో వివాదానికి దారి తీసింది. తనను పోలీసులు కొట్టారంటూ.. ఎంపీ పార్లమెంటు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. ఇక, బాధితుల'మ'ని చెబుతున్న మహిళలు.. మీడియా ముందుకు రావటం, వారికి బీజేపీ మద్ద తు పలకతో వివాదం రాజుకుంది. మహిళా కమిషన్ కూడా తీవ్రంగా స్పందించారు.. ఏకంగా ఇద్దరు సభ్యులతో కూడిన కమిటీని సందేశం ఖళీ గ్రామానికి పంపించింది. అయితే.. వారిని కూడా తృణమూల్ కార్యకర్తలు అడ్డుకున్నారు. ఇలా.. ఒక'దాని తర్వాత ఒక'టి పరిస్థితులు ఏర్పాడడంతో సీఎం మ'మ'తా బెనర్జీ సూచన.. ఇది ఉద్దేశపూర్వకంగా పూర్వ ఎన్నికలకు ముందు బీజేపీ ఆడుతోంది. మరోవైపుబాధిత మహిళలను బయటకు తీసుకువచ్చిన మహిళా కమిషన్.. వారితో కేసులు పెట్టింది. దీనితో 18 మంది అధికార పార్టీ కార్య కర్తలపై రేప్, హత్యాయత్నం కింద పోలీసులు కేసులు పెట్టారు. ఇక, రాష్ట్రానికి పార్లమెంటు ఎథిక్స్ కమిటీ రావడం ఏంటని ప్రశ్నిస్తూ.. తృణమూల్ కాంగ్రెస్ సుప్రీంకు ఎక్కింది. దీనిని విచారించిన కోర్టు ఎథిక్స్ కమిటీ పర్యటనపై స్టే విధించింది. ప్రస్తుతం ఈ వ్యవహారం మరింత ముదురుతూనే ఉంది. సందేశ్ ఖాళీలో ప్రస్తుతం అప్రకటిత కర్ఫ్యూను అమలు చేస్తున్నారు.

# రాజీవ్ రహదారి వంకరలు సరిచేయరా

కరీంనగర్, రాజీవ్ రహదారి నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారింది. రోడ్డు మార్గంలో నిత్యం ప్రమాదాలు సర్వసాధారణంగా మారాయి. ఈ రహదారిని సక్రమంగా మార్చాలని తెలంగాణ ఉద్యమ సమయంలో సిఎం కెసిఆర్, హరీష్ రావులు డిమాండ్ చేయడమే గాకుండా ఆందోళనలు కూడా చేపట్టారు. అయినా అది సాకారం కాలేదు. ఇప్పటికీ దానిని పట్టిచుకోవడం లేదు. రాజీవ్ రహదారిపై 24 గంటలపాటు వాహనాల రద్దీ ఉంటుంది. వంకరలు మూలములపులు సరి చేయాలన్న డిమాండ్‌ను గత ప్రభుత్వం ఏనాడూ పట్టించుకోలేదు. ఇటువంటి ప్రమాదకరంగా ఉన్న ప్రాంతంలో రాజీవ్ రహదారికి రక్షణ చర్యలు పటిష్టంగా ఏర్పాటు చేయాల్సి ఉండగా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో వాహనదారుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ప్రమాద సంఘటన జరిగిన సమయాల్లో అధికారులు హడావుడి చేసి నియంత్రణ చర్యలు చేపడతామని చెప్పడం మినహా శాశ్వతంగా ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తుండడంతో ప్రమాదాలు పునరావృత మవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. వరుస ప్రమాదాలు జరిగి వాహనదారులు ప్రాణాలు గాలిలో కలుస్తున్నా రాజీవ్‌రహదారి నిర్వహణ సంస్థకాని, ఆర్అండ్‌బీ అధికారులు, పోలీసులు, ఇతర ఉన్నతాధికారులు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోకపోవడం ఆందోళనను కలిగిస్తున్నది. రక్షణ చర్యలు చేపట్టకుండా నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తూ ఇంకెందరి ప్రాణాలు బలితీసుకుంటారని ప్రజలు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని రాజీవ్‌రహదారి, ఇతర ప్రధాన రహదారులు, రోడ్లతోపాటు గ్రామీణ ప్రాంతాల రోడ్లను ఆనుకుని ఉన్న వ్యవసాయ బావులు, ఎస్సారెస్పీ కాలువలు ఎలాంటి రక్షణ లేకుండా

# ఎలక్ట్రిక్ వాహనదారులకు గుడ్ న్యూస్




న్యూఢిల్లీ, ఎలక్ట్రిక్ వాహనాల విషయంలో వినియోగదారులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య బ్యాటరీ చార్జింగ్. బ్యాటరీ ఫుల్ చార్జ్ అవడానికి అధిక సమయం పడుతుండటం.. బయటకు వెళ్తే.. ఆకస్మాత్తుగా చార్జింగ్ అయిపోతే అక్కడే పెట్టుకునే అవకాశం లేకపోవడం. దీంతో వారు దూర ప్రయాణాలకు ఈ వాహనాలను వినియోగించడం లేదు. ఈ క్రమంలో పెట్రోల్ బంకులు ఉన్నట్లు ఈవీ చార్జింగ్ స్టేషన్లు అందుబాటులోకి వస్తే గానీ సమస్యకు పరిష్కారం రాదు. ఈ క్రమంలో ప్రముఖ కార్ల తయారీ సంస్థ హ్యూందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ దీనిపై ఫోకస్ పెట్టింది. పెట్రోల్ బంకులు ఉన్నట్లుగానే చార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. మన దేశంలోని ప్రధాన నగరాలతో పాటు హైవేలపై తన అల్ట్రా-హై స్పీడ్ పబ్లిక్ ఈవీ చార్జింగ్ నెట్‌వర్క్‌ను మరింతగా విస్తరిస్తున్నట్లు పేర్కొంది.హ్యూందాయ్ ఇప్పటి వరకూ మొత్తం పదకొండు అల్ట్రా-ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్‌లను కలిగి ఉంది. ప్రతి ఒక్క స్టేషన్లో మూడు ఛార్జింగ్ పాయింట్‌లు ఉన్నాయి. ఎలక్ట్రిక్ వాహన దారుల ఆందోళనను తగ్గిస్తూ నగరంలో ప్రయాణంతో పాటు హైవేలపై ప్రయాణానికి అనువుగా మార్చింది. హ్యూందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జే వాన్ ర్యూ మాట్లాడుతూ తమ సంస్థను తాము ఎల్లప్పుడూ కొత్త బెంచ్‌మార్క్‌లను రూపొందించడానికి, పరిశ్రమను ఉదాహరణగా నడిపించడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. 'ప్రోగ్రెస్ ఫర్ హ్యుమానిటీ' అనే మా గ్లోబల్ విజన్‌తో సమలేఖనం చేయబడిన హ్యుందాయ్ తన కస్టమర్ అవసరాలన్నింటినీ తీర్చడానికి ఎల్లప్పుడూ కృషి చేస్తోంది. సంపూర్ణ ఎలక్ట్రిక్ వాహన పర్యావరణ వ్యవస్థను రూపొందించడంపై భారత ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా, హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ కస్టమర్ ఈవీ యాజమాన్య అనుభవాన్ని మెరుగుపరచడానికి కట్టుబడి ఉందని చెప్పారు. అందులో భాగంగానే తమ అల్ట్రా-ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్‌లను 11 స్థానాలకు విస్తరించామని వివరించారు.ఈ ఛార్జింగ్ స్టేషన్లు వ్యూహాత్మకంగా ముంబై, పూణే బెంగళూరు వంటి నగరాలు, అలాగే ఢిల్లీ-చండీగఢ్, ముంబై-సూరత్ వంటి ప్రధాన రహదారుల వెంట ఏర్పాటు చేశారు. ఆయా స్టేషన్లలో కేవలం హ్యుందాయ్ వాహనాలకే కాక నాన్-హ్యుందాయ్ ఈవీ యజమానులకు కూడా రెండు గంటలపాటు చార్జింగ్ పెట్టుకునే అవకాశం ఇస్తారు. ఆయా స్టేషన్ల వద్దే కాఫీ షాపుల వంటి అదనపు సౌకర్యాలు ఉన్నాయి. హ్యుందాయ్ అల్ట్రా-ఫాస్ట్ ఛార్జర్‌లు శీఘ్ర ఛార్జింగ్ అనుభవాన్ని అందిస్తాయి. ప్రత్యేకించి హ్యుందాయ్ ఐయనిక్5వంటి మోడళ్లకు ఇది కేవలం 21 నిమిషాల్లో 10 నుంచి 80 శాతం వరకు ఛార్జ్ చేస్తుంది. ఛార్జింగ్ ధరలు సరసమైనవిగా ఉంటాయి. యూనిట్‌కు రూ.18 నుంచి ప్రారంభమవుతాయి. మైహ్యుందాయ్ యాప్ ద్వారా సౌకర్యవంతంగా యాక్సెస్ చేయవచ్చు.

## కష్టపడడం అలవాటు చేసుకోవాలి !

తిరుమల, ప్రతి ఒక్కరికీ కలలు కనే స్వేచ్ఛ ఉంది... పేదైనా, ధనికుడైనా, స్త్రీలైనా పురుషులైనా. కలలు వాస్తవరూపం ధరిస్తాయని స్వప్నాలను సాకారం చేసుకున్నవారు పదేపదే చెబుతారు. కల కనడం అంటే సగం యుద్ధం గెలిచినట్లు. మిగతా సగభాగం చాలా ముఖ్యమైంది- 'తీవ్రమైన కృషి'...శరీరం 'ఆగు... నేను అలసిపోయాను' అంటే- 'ఇంతకంటే నా వల్లకాదు' అని మనసంటుంది. హృదయం 'నువ్వు సాధించాల్సిన లక్ష్యం అదిగో వెళ్ళు- ప్రతిభకు సానపట్టు' అంటుంది.ప్రతిభ అనేది సహజంగా వచ్చేది. నైపుణ్యం గంటలకొద్దీ శ్రమించినప్పుడే సాధ్యం.

# మద్య నిషేధంపై ఎందుకిన్ని డొంక తిరుగుళ్ళు ?

హైదరాబాద్, కోవిడ్ కాలంలో మద్యం షాపులు లేవు. నూటికి 90 శాతం జనం తాగడం మానేశారు. మందు లేకుండా జరగలేదా? జైలులో మందు దొరకదు కదా? తాగకుండానే ఉన్నారు. అయితే ఈ మందు అవసరం ఎవరికి? లాభాలు ఆశించే వారికి. అందుకే మోడీ ప్రభుత్వం కోవిడ్ సమయంలో పాఠశాలలు తెరవడానికి అనుమతి ఇవ్వలేదు. కానీ మందు షాపులను తెరవడానికి అనుమతించబడింది. జగన్ ప్రభుత్వం జీ హుజూర్ అంటూ మద్దెల వాయించింది. మహమ్మారిగా మారిన మద్యాన్ని నియంత్రిస్తేనే జనానికి ఆరోగ్యం. నేరాలు తగ్గించేందుకు వీలవుతుంది. పేదరికాన్ని ఎదిరించే శక్తి వస్తుంది. తాము అధికారంలోకి వస్తే మద్యం నిషేధిస్తామని 2018 పాదయాత్ర సందర్భంగా జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. 2019లో అధికారంలోకి రాగానే మద్య నిషేధం (ఏడాదికి 20 శాతం చొప్పున) చేస్తూ చట్టం చేశారు. 2024 ఎన్నికలకు మద్యం అమ్మకాలు లేకుండా నిషేధాన్ని అమలు చేసి ఓట్లు అడగడానికి వస్తానని శపథం చేశారు. మద్యం వలన కుటుంబ సంబంధాలు దెబ్బతింటాయని, మానవ సంబంధాలు నాశనం అవ ప్రసాదూ జి.ఓ ఇచ్చారు.ఇచ్చిన హామీ మేరకు చట్టం ప్రకారం 20 శాతం షాపులు మొదటి సంవత్సరం తగ్గించారు. రెండో సంవత్సరం కోవిడ్ కారణంగా మూసిన షాపులు తెరిచే సందర్భంలో మరో 13 శాతం షాపులు తగ్గాయి. కానీ ఆ తర్వాత పిల్లిమొగ్గలు వేశారు. నిషేధం కాస్త నియంత్రణలోకి వచ్చింది. మద్యం రేట్లు పెంచడం ద్వారా తాగడం తగ్గుతుందని భారీగా రేట్లు పెంచారు. ఆ తర్వాత అక్రమ మద్యం పేరుతో రేట్లు తగ్గించారు. కానీ ఈ లోపు చల్లగా అస్మదీయులతో అక్రమ వ్యాపారానికి లాకులు ఎత్తారు. మూసివేసిన బెల్ట్ షాపులు ఊరూరా తిరిగి తెరుచుకున్నాయి. ప్రభుత్వమే నడిపించే మద్యం షాపుల్లో అమ్మకాల లెక్కలు లేకుండా పోయాయి. అధికారిక లెక్కల్లో మద్యం తాగడం తగ్గినట్లు చూపిస్తున్నారు. కానీ ఆచరణలో ప్రభుత్వ మద్యం అమ్మడం, తాగడం, ఆదాయాలన్నీ పైపైకి ఎగబాకాయి. దాంతో మద్యంపై ఆదాయం 2018 నాటికి రూ.17,000 కోట్లు ఉండగా 2024 నాటికి రూ.25 వేల కోట్లకు పెరిగింది. మద్య నిషేధం-నియంత్రణ నీరు కారాయి.కొద్ది రోజుల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. మన రాష్ట్రంలో పార్లమెంటు, శాసనసభకు ఎన్నికలు జరగనున్నాయి. ప్రజలను ఏడిపిస్తున్న మద్యం సమస్య మీద ఆయా రాజకీయ పార్టీల వైఖరి ఏమిటి? మద్యాన్ని నియంత్రించడానికి, తాగుడు తగ్గించడానికి, పేదరికం నుండి బయటపడేందుకు, ఆరోగ్యాన్ని కాపాడేందుకు, నేరాలు తగ్గించేందుకు, మహిళల గౌరవాన్ని కాపాడేందుకు, రాజకీయ పక్షాలు ఆలోచిస్తాయా? లేక ప్రజలను పీడించి మరింత లాభాలను సంపాదించుకునే ప్రయత్నం చేస్తాయా? మద్యం సమస్య మీద అనేక అధ్యయనాలు జరిగాయి, జరుగుతున్నాయి. మన దేశంలో ప్రతి ముగ్గురిలో ఒకరికి తాగుడు అలవాటు ఉందట. దీనిని కనీసం రెట్టింపు చేయడం ద్వారా తమ లాభాలను రెట్టింపు చేసుకోకుండా బహుళజాతి కంపెనీలు, దేశీయ కంపెనీలు ప్రయత్నిస్తున్నాయి. తమ మార్కెట్‌ను పెంచుకునేందుకు వివిధ రూపాల్లో దొంగ చాటుగా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇక ప్రజల ఓట్లతో అధికారంలోకి వస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మద్యం అమ్మకాల ద్వారా తమ బహుళ ప్రయోజనాలను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలు ఒత్తిడి వచ్చినప్పుడు వాటిని తగ్గించడానికి ప్రయత్నిస్తున్నారు. అక్కడో ఇక్కడో కొన్ని మినహాయింపులు తప్ప! మద్యపానం వల్ల జిడిపిలో 1.45 శాతం ఆర్థికంగా దేశం నష్టపోతుందని ఇటీవల వచ్చిన ఒక అధ్యయనం తెలియజేసింది.మొత్తం బడ్జెట్‌లో ఆరోగ్యం కోసం కేటాయిస్తోంది 1.1 శాతం మాత్రమే! ఆరోగ్య సంరక్షణకు కేటాయిస్తున్న దానికంటే మద్యం తాగడం వల్ల దేశం ఆర్థికంగా నష్టపోతున్నది. దీనితో పాటుగా ప్రజల ఆరోగ్యం క్షీణించడంలో, పేదరికం పెరగడంలో, హింస పెరగడంలో కూడా దీని ప్రభావం ఎంత ఉందో ఈ అధ్యయనాలు తెలియచేస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య మద్యం తాగడాన్ని తగ్గించడానికి అన్ని చర్యలు చేపట్టాలని సూచించింది. ధరలు పెంచడం ద్వారా మద్యం తాగుడును నిరుత్సాహపరచాలని కూడా ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసింది.

ఎంత తాగుతున్నారు ? ఎంత తాగుతున్నారు ?

1990 నుండి 2017 వరకు 189 దేశాల్లో మద్యం ఎంత తాగుతున్నారు, దాని ప్రభావం ఎంత ఉంది అని ఇటీవల ఒక అధ్యయనం చేశారు. మన దేశంలో ఈ కాలంలో 38 శాతం తాగడం పెరిగిందని తేలింది. అంతే కాదు, తాగుతున్న మోతాదు కూడా పెరిగింది. మన దేశంలో గతంలో సంవత్సరానికి ఒక వ్యక్తి 4. 3 లీటర్ల లిక్కర్ తాగేవాడు. ఇప్పుడు 2017 నాటికి 5.9 లీటర్ల మద్యం తాగుతున్నారు. కర్ణాటక రాష్ట్రంలో సగటున ఒక మనిషి తొమ్మిది లీటర్లు తాగుతున్నారు.కేరళలో ఎన్.హెచ్.ఎఫ్.ఎస్.-4, 2015-16 సర్వే ప్రకారం 37 శాతం పురుషులకు 1.6 శాతం మహిళలకు మద్యం తాగే అలవాటు ఉండగా ఎన్.హెచ్. ఎఫ్ ఎస్-5, 2019- 20 సర్వే ప్రకారం 19.9 శాతం పురుషులు, 0.2 శాతం మహిళలు (సగటున 9.4 శాతం) తాగుతున్నట్లు తేలింది. అంటే తగ్గింది. పశ్చిమ బెంగాల్‌లో తాగుడు చాలా ఆందోళనకరంగా పెరిగిందని పేర్కొన్నారు. 29 శాతం మంది తాగుతుండగా చిన్నపిల్లల్లో నాలుగు శాతం తాగుతున్నారట. మన దేశంలో 11.5 శాతం (15-49 వయస్సులో పురుషులు 31.2 శాతం) జనం తాగుతూ జాతీయ సగటు 9.9 శాతం (మగవాళ్ళు 22 శాతం) ఉంది. బీహార్‌లో 1.7 శాతం మంది మాత్రమే ప్రస్తుతం తాగుతున్నారు.



తాగుడును నియంత్రించలేమా ?

పై వివరాలు చూసినప్పుడు దేశవ్యాప్తంగా తాగుడు అలవాటు ప్రజలందరిలో ఒకే విధంగా లేదు. ఆయా రాష్ట్రాల్లో లిక్కర్ కంపనీలు, మాఫియా, అందుకు సహకరించే ప్రభుత్వాలు లిక్కర్ పెంపుదలకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. కేరళలో "విముక్తి" పేరుతో తాగుడికి వ్యతిరేకంగా కుడుంబశ్రీ, ఆరోగ్య శాఖ కలిసి విస్తృతమైన ప్రచారం చేపట్టారు. అందులో మహిళలు, యువకులు ప్రధాన భాగస్వాములుగా ఉన్నారు. ఆ రాష్ట్రంలో 2016లో ఒక విధానం 730 బార్లను ఏర్పాటు చేయడం జరిగింది. బీహార్, గుజరాత్, నాగాలాండ్, లక్షద్వీప్‌లలో మద్యనిషేధం ఉంది. గుజరాత్ గిఫ్ట్ సిటీలో ఇటీవల మద్యాన్ని అనుమతించారు.ఆనాడు మహిళలు నిరసన వ్యక్తం చేసిన ఫలితంగా బీహార్‌లో 2016 ఎన్నికలవేళ నితీష్ కుమార్ మద్య నిషేధం హామీ ఇచ్చి ఎన్నికల తర్వాత కఠినంగా అమలు చేశారు. ఫలితంగా భారీగా తాగే వారి సంఖ్య తగ్గడానికి కారణమైంది. అందుకు భిన్నంగా పశ్చిమ బెంగాల్‌లో అమెజాన్, బిగ్ బాస్కెట్ కంపెనీల ద్వారా హోమ్ డెలివరీ ప్రవేశపెట్టారు. చిన్న చిన్న ప్యాకెట్లు, చిన్న సీసాలలో ప్యాకేజీ చేయడం కూడా విస్తరించడానికి కారణమైంది. మన రాష్ట్ర అనుభవం కూడా అదే. 1985లో నాటి ఎన్టీఆర్ ప్రభుత్వం "వారుణీ వాహిని" పథకాన్ని ప్రవేశపెట్టి బాటిళ్ల నుంచి ప్లాస్టిక్ సాచెట్లలో మద్యం పంపిణీ చేయడంతో ఒక్క సంవత్సరంలోనే రూ.200 కోట్ల నుంచి రూ.600 కోట్ల ఆదాయాన్ని పెంచుకోగలిగింది. 89-90 నాటికి పెరగడం విస్తారంగా సారా సేవనండం, అదే సమయంలో బియ్యం రేట్లు పెరగడం, అక్షరాస్యత ఉద్యమం వంటి కారణాలతో భారీగా చారిత్రాత్మకమైన సారా వ్యతిరేక పోరాటం జరిగింది. ఫలితంగా 95లో ఎన్టీఆర్ మద్యనిషేధం విధించినప్పుడు మద్యం వాడకం పడిపోయింది.భారత రాజ్యాంగం ఆర్టికల్ 47లో మద్య నియంత్రణను లక్ష్యంగా చేసుకుంది. అందుకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం విధి విధానాలను రూపొందించి అమలు చేయాలి. కానీ బహుళజాతి కంపెనీలతో సంబంధాలే కేంద్ర ప్రభుత్వానికి ప్రధానం అయ్యాయి. స్వదేశీ, విదేశీ పొత్తులతో మురిసిపోతున్నారు. పాలకుల మద్దతుతో మద్యం వ్యాపారం విస్తరిస్తున్నది. మద్యం ద్వారా ఆదాయం లేకపోతే ప్రభుత్వాలు ఎలా నడుస్తాయంటూ జనాన్ని నమ్ముతున్నారు.కోవిడ్ కాలంలో మద్యం షాపులు లేవు. నూటికి 90 శాతం జనం తాగడం మానేశారు. మందు లేకుండా జరగలేదా? జైలులో మందు దొరకదు కదా? తాగకుండానే ఉన్నారు. అయితే ఈ మందు అవసరం ఎవరికి? లాభాలు ఆశించే వారికి. అందుకే మోడీ ప్రభుత్వం కోవిడ్ సమయంలో పాఠశాలలు తెరవడానికి అనుమతి ఇవ్వలేదు. కానీ మద్యం షాపులను తెరవడానికి అనుమతించబడింది. జగన్ ప్రభుత్వం జీ హుజూర్ అంటూ మద్దెల వాయించింది. మహమ్మారిగా మారిన మద్యాన్ని నియంత్రిస్తేనే జనానికి ఆరోగ్యం. నేరాలు తగ్గించేందుకు వీలవుతుంది. కుటుంబాలు, ఆ కుటుంబంలో పిల్లలు ఒకరికి మరొకరుగా బతుకు బండి నడుస్తుంది. పేదరికాన్ని ఎదిరించే శక్తి వస్తుంది. ఎన్నికల సందర్భంగా మహిళలు మరోసారి ఆవేదనతో గళమెత్తుతున్నారు. చేయలేనివారికి అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత ఉందా అన్నది వారి ప్రశ్న!

# రైతులకు భారంగా కూలీ రేట్లు

ఖమ్మం, మిర్చి రైతులను కూలీల కొరత వేధిస్తోంది. ఓ వైపు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు రాక ఆందోళనలు చెందుతుంటే పంట ఏరడానికి కూలీల సమస్య తీవ్రంగా మారింది.ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గత కొన్ని రోజులుగా మిర్చీ కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ క్రమంలో స్థానికంగా కూలీలు దొరుకకపోవడంతో రైతులు ప్రత్యా మ్నాయ మార్గాలు వెతుకుతున్నారు. ఖర్చు భారమైనా ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు వెళ్లి కూలీలను తీసుకొస్తున్నారు. వరంగల్, ఖమ్మం ఉమ్మడి రెండు జిల్లాలో ఇతర రాష్ట్రాలకు చెందిన కూలీలు సుమారు 25 వేల మందికి పైగానే పని చేస్తున్నారు. ఈ ఏడాది మిర్చీ పైరుపై వైరస్‌ల ప్రభావం ఎక్కువగా ఉండడంతో నివారణకోసం రైతులు భారీగా పెట్టుబడులు పెట్టారు. దాంతో సాగుకే ఖర్చు తడిసి మోపెడైంది. పంట బాగానే పండినా కూలీల కొరతతో సకాలంలో పంటను తీసుకోలేకపోతున్నారు. స్థానికంగా అందుబాటులో లేకపోవడంతో ఇతర రాష్ట్రాలకు వెళ్లి కూలీలను తీసుకొస్తున్నారు. మధ్యప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ లకు చెందిన సుమారు వేల మంది కూలీలు మిర్చీ కోతలు చేపడుతున్నారు. తమ పంటను కోసి విక్రయిం చేందుకు తొందర పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఖర్చు భారమైనా ఇతర ప్రాంతాల నుంచి కూలీలను తీసుకొస్తున్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి పంటను పండించిన మిర్చీ రైతులకు స్థానికంగా కూలీలు దొరక్క పోవడంతో పొరుగు రాష్ట్రాలకు ప్రయాణమై వలస కూలీలను మిర్చీ కోతలకు తీసుకు రావడం వారికి అదనపు భారంగా మారింది. పంట పండించడానికి అప్పో సప్పో చేసి రైతులు పెట్టుబడులు పెట్టారు. కానీ చేతి కందిన పంటను కోయించడా నికి కూలీలు దొరక్క పోవడంతో నానా ఆగచాట్లు పడాల్సి వస్తోంది. ఈ పరిస్థితిని అధిగ మించడానికి అన్నదాతలు వలస కూలీలపై ఆధారపడక తప్పడం లేదు. దీంతో రైతులకు ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. మిర్చి కోతలకోసం వచ్చే కూలీలు ఖమ్మం జిల్లాతోపాటుగా ఉమ్మడి వరంగల్, నల్లగొండ, గుంటూరు తదితర జిల్లాలకు కూడా వెళ్తుంటారు. కాగా.. కొందరు రైతులు తమ పరిచయాల మేరకు నేరుగా ఆయా ప్రాంతాలకు వెళ్లి కూలీలతో మాట్లాడి తీసుకొస్తున్నారు. ముందుగా అక్కడకు వెళ్లి, అడ్వాన్సు చెల్లించిన వారం రోజుల తర్వాత కూలీలు చెప్పిన ప్రాంతానికి చేరుకుంటున్నారు. పొరుగు రాష్ట్రాల కూలీలను రప్పించడం రైతులకు భారంగా మారుతుంది. పంట చేతికందిన సమయంలో గ్రామాలలో కూలీల కొరత తీవ్రంగా ఉంది. దీంతో పొరుగు రాష్ట్రాల కూలీలపైనే ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది.

# కేసు ఉపసంహరించుకుంటేనే అప్పు!

న్యూఢిల్లీ : రుణ పరిమితిలో కోటాను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన ఒరిజినల్ వ్యాజ్యాన్ని ఉపసంహరించుకుంటేనే ఎక్కువ రుణాలు తీసుకునేందుకు అనుమతిస్తామన్న కేంద్ర ప్రభుత్వ షరతును కేరళ తిరస్కరించింది. కేసు ఉపసంహరించుకుంటే మరో రూ.13,600 కోట్లు అప్పు తీసుకోకూడదని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. అయితే న్యాయమైన హక్కుల కోసమే న్యాయ పోరాటమని, దావాను ఉపసంహరించుకోబోమని రాష్ట్ర ప్రభుత్వం హాజరైన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సుప్రీంకోర్టులో స్పష్టం చేశారు. దీనిని అనుసరించి, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కెవి విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం కేరళ ఒరిజినల్ పిటిషన్, మధ్యంతర ఉపశమనం కోరుతూ చేసిన పిటిషన్‌పై వివరణాత్మక విచారణను మార్చి 6, 7 తేదీల్లో నిర్వహించామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవహారాల్లో అక్రమంగా జోక్యం చేసుకుంటూ రుణ పరిమితిని కేంద్ర ప్రభుత్వం తగ్గించడాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో కేరళ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసింది. రూ.26,000 కోట్లు అత్యవసరంగా రుణం తీసుకోవడానికి అనుమతించాలని కేరళ ప్రత్యేక పిటిషన్‌ను కూడా దాఖలు చేసింది.గత గురువారం కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపింది. అయితే.. ఎక్కువ మొత్తంలో రుణం తీసుకునేందుకు అనుమతినివ్వాలంటే.. ముందుగా సుప్రీంకోర్టులో కేరళ వేసిన కేసును ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వం ప్రతికూల వైఖరిని అవలంభించిందని ఆ చర్చలో కపిల్ సిబల్ ఎత్తిచూపారు.'కేసు ఉపసంహరించుకుంటే రూ.13,600 కోట్లు రుణం తీసుకునేందుకు వీలుంటుందని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ప్రస్తుత మార్గదర్శకాల ప్రకారం, కేరళ మరో రూ.11,731 కోట్లు రుణం తీసుకోవచ్చు. ఎక్కువ డబ్బు తీసుకునేందుకు వీలుగా కేసు ఉపసంహరించుకోవాలని షరతు పెట్టడం ఆమోదయోగ్యం కాదు. ఇంధన రంగ అవసరాల కోసం అన్ని ఇతర రాష్ట్రాలు రూ.5,000 కోట్ల వరకు రుణం తీసుకునేందుకు అనుమతించారు. అయితే, కోర్టు కేసు కారణంగా కేరళకు మాత్రమే అనుమతి ఇవ్వలేదు' కపిల్ సిబల్ వాదించారు.కేంద్ర ప్రభుత్వం తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ఎన్ వెంకటరామన్ వాదనలు వినిపిస్తున్నాయి.. కేంద్ర ప్రభుత్వ చర్యలను చట్టపరంగా ప్రశ్నించిన తరువాత మరిన్ని రుణాలు తీసుకునేందుకు కేరళ అనుమతి కోరడం సరికాదన్నారు. మార్గదర్శకాలకు మించి రుణం తీసుకునే హక్కును కేరళ డిమాండ్ చేస్తోందన్నారు. కేసు, చర్చ పరస్పర విరుద్ధం కాదని, సుప్రీంకోర్టును ఆశ్రయించకముందే కేరళ అనుమతించిన పరిమితి కంటే ఎక్కువ రుణం తీసుకుందని వాదించారు. దానికి తోడు ఇంకా ఎక్కువ రుణాలు తీసుకునేందుకు అనుమతించాలని కోరుకుంటున్నాను అన్నారు. అంతకంటే ముందు కేసును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులు తీవ్ర వాగ్వివాదానికి దిగడంతో ధర్మాసనం జోక్యం చేసుకుంది. ఈ అంశంపై కేంద్రం, మధ్య రాజీలేని రాష్ట్రవివాదం చోటుచేసుకున్న నేపథ్యంలో ఏర్పాటు చేసుకోవచ్చని కోర్టు స్పష్టం చేసింది. ఇది చాలా ముఖ్యమైన ఆర్థిక అంశం కాబట్టి, కోర్టు జోక్యం కొన్ని పరిమితులు ఉన్నాయని ధర్మాసనం గుర్తించింది. రాజ్యాంగం, మార్గదర్శకాల ప్రకారం తమకు దక్కాల్సిన హక్కును మాత్రమే అడుగుతున్నానని సిబల్ పునరుద్ఘాటించారు. దీంతో తదుపరి మార్చి 6, 7న విచారణ నాటికి ధర్మాసనం వాయిదా వేసింది.

## ఎస్మా ప్రయోగం..

లక్నో : హర్యానా, పంజాబ్ రాష్ట్రాల్లో అన్నదాతల ఆందోళనల నేపథ్యంలో నిరసనలపై ఉక్కుపాదం మోపేందుకు ఉత్తరప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ముందస్తు అణచివేత చర్యలకు దిగింది. పాత ఫించను విధానం పునరుద్ధరణ కోసం కార్మిక , ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు ఉద్యమించేందుకు సిద్ధమవుతున్న తరుణంలో యోగి ప్రభుత్వం అత్యవసర సర్వీసుల నిర్వహణ చట్టాన్ని (ఎస్మాను) ప్రయోగించింది. అన్ని రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు, కార్పొరేషన్లలోని ఉద్యోగులు, అధికారులు సమ్మెలు చేయడంపై ఆరు నెలలు, నిరసనలు నిషేధం విధించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి (ఎస్ఎస్) దేవేశ్ చతుర్వేది సోమవారం ఒక నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. 'ఉత్తరప్రదేశ్ ఎస్మా 1966లో సెక్షన్-3లో సబ్ సెక్షన్ 1 ప్రకారం ఈ నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుంచి ఈ నిషేధం ఆరు నెలల పాటు అమలులో ఉంటుందన్నారు.ఈ అప్రజాస్వామిక చర్యను తాము వ్యతిరేకిస్తామని కార్మిక, ఉద్యోగ సంఘాలు ఉన్నాయి. సిఐటియు ప్రధాన కార్యదర్శి ప్రేమ్ నాథ్ రారు మీడియాతో మాట్లాడుతూ ఇటువంటి బెదిరింపులకు తాము భయపడేది. 'నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, కనీస వేతనం, రైతులకు ఎంఎస్‌పి నిజమైన సమస్యలపై దశలవారీగా ఆందోళనలను ఉధృతం చేయాలని సిఐటియు, సంయుక్త కిసాన్ మోర్చా నిర్ణయించారు.

# మేడారంలో అత్యవసర ఆస్పత్రి



ములుగు, మేడారం జాతరకు భక్తులు క్యూ కట్టారు ఇప్పటికే 50 లక్షలకు పైగా మంది భక్తులు మేడారం దర్శించుకున్నారు. బుధవారం నుంచి మేడారం మహాజాతర మొదలు కాబోతుండటంతో భక్తులు పోటెత్తనున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా వైద్యఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. స్థానిక టీటీడీ కళ్యాణ మండపంలో 50 బెడ్స్ దవాఖాన ఏర్పాటు చేశారు. 30 చోట్ల ఉచిత హెల్త్‌క్యాంప్‌లు నిర్వహిస్తున్నారు. భక్తులకు 24 గంటల పాటు వైద్య సౌకర్యం అందించనున్నారు. అన్ని చోట్లా కలిపి 150 మంది స్పెషలిస్టు డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉన్నారు. జాతర పరిసర ప్రాంతాల్లో 4 బెడ్స్‌తో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఒక్కో చోట ముగ్గురు డాక్టర్లు అందుబాటులో ఉంటారు. డాక్టర్లు, ఏఎన్ఎంలు, పారామెడికల్ సిబ్బంది కలిపి రెండు వేల మందికి పైగా జాతరలో డ్యూటీలు నిర్వహిస్తారని డీఎంఅండ్‌హెచ్‌వో అప్పయ్య ప్రకటించారు. అత్యవసరంగా రోగులను తరలించేందుకు 108 అంబులెన్సులు 15 అందుబాటులో ఉంచారు. అలాగే టెంపరరీ బ్లడ్ బ్యాంక్ కూడా ఏర్పాటు చేశారు. మహజాతర సందర్భంగా సరిపోయే బెడ్స్,మెడిసిన్, ఇంజెక్షన్ లను అందుబాటులో ఉంచారు అధికారులు. జాతర సమయంలో ప్రతి రోజు 300 మందికి పైగా ఔట్ పేషంట్లకు ట్రీట్మెంట్ అందించేందుకు ఏర్పాట్లు చేశారు. ఫిట్స్ , స్పృహ తప్పి పోవడం , ఆల్కహాల్ ఇంటాక్సిక్, తల గాయాలతో హెల్త్ క్యాంపస్ కు వస్తున్నారు బాధితులు.ఎమర్జెన్సీ కేసులను ములుగు టౌన్ కు తరలిస్తున్నారు వైద్యులు. ఇతర ప్రాంతాల నుంచి భక్తులు వస్తుండటంతో భక్తులు తమ జాగ్రత్తలో ఉండాలని సూచిస్తున్నారు వైద్యులు. మేడారం జాతర కోసం రాష్ట్ర ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. మౌలిక వసతులు, నిర్వహణ కోసం రూ.105 కోట్లు కేటాయించిన సంగతి తెలిసిందే.

# దక్షిణ ట్రిపుల్ ఆర్ కు పచ్చజెండా...

హైదరాబాద్ : ఢిల్లీ పర్యటనలో ఉన్న సిఎం రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో మం గళవారం సమావేశమయ్యారు. గడ్కరీని ఆయన అధికారిక నివాసంలో సుమారు గంటన్నరపాటు కొనసాగి న భేటీలో రాష్ట్రంలో జాతీయ ప్రణాళిక విస్తరణ, జాతీయ రహదారు ల పనులకు సంబంధించిన వివిధ స మాస్యలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కాగా, తెలంగాణలోని జాతీయ నిర్మాణం, అభివృద్ధి పనులపై రేవంత్‌రెడ్డి ము ఖ్యంగా చర్చించారు. అందులో భాగంగా 15రాష్ట్రాలను జాతీయ జాబితాలో చేర్చాలని సిఎం విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు నల్గొండ టౌన్‌కు బైపాస్ రోడ్డు నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి చేశారు. సిఐఆర్ఎఫ్ ఫండ్స్ పెంపుదలతో పాటు శ్రీశైలం టు హైదరాబాద్ జాతీయ రహదారికి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం, రీజనల్ రింగ్‌రోడ్డు దక్షిణ భాగం పనులు.. హైదరాబాద్ టు-కల్వకుర్తి, హైదరాబాద్ -టు విజయవాడ లైనింగ్ పనులకు నిధులు కేటాయించాలని సిఎం రేవంత్ కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీకి విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు నల్గొండలో రవాణా శిక్షణ కేంద్రం ఏర్పాటు నితిన్ గడ్కరీతో సిఎం చర్చలు జరిపారు.

జాతీయ రహదారి ప్రకటనపై తొలగిన అడ్డంకులు

రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం (చౌటుప్పల్- టు అమన్‌గల్ టు -షాద్‌నగర్- టు సంగారెడ్డి- 182 కి.మీ) జాతీయ రహదారి ప్రకటనకు సంబంధించి ప్రస్తుతం అడ్డంకులు తొలగిపోయాయి. ఆర్ఆర్ ఉత్తరం ఇప్పటికే జాతీయ రహదారిగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం తాజాగా ముఖ్యమంత్రి రెడ్డి, నితిన్ గడ్కరీతో సమావేశమైన తర్వాత రేవంత్ ఆర్ఆర్ఆర్ దక్షిణ జాతీయ రహదారిగా ప్రకటించేందుకు ప్రతిపాదనలు తయారు చేశారు. ఆర్ఆర్ఆర్ అంశంతో పాటు తెలంగాణలో జాతీయ ప్రాజెక్టు విస్తరణకు అనుమతి, పలు ముఖ్యమైన రాష్ట్ర బ్రాండ్‌ను జాతీయ బిల్డర్‌గా అప్‌లోడ్ చేయాలని నిర్ణయించిన జాతీయ జాతీయ శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి సిఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో జాతీయ కేంద్రంగా విస్తరించాల్సిన రాష్ట్ర జాబితాను మంత్రికి ముఖ్యమంత్రి అనుమతి. ఆయా రహదా రులను జాతీయ జాబితాలో ప్రకటించాల్సిన ఆవశ్యకత గురించి సిఎం రేవంత్ కేంద్రమంత్రితో వివరించారు. ఈ విషయంలో ప్రతిష్టంభన. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యత స్వీకరించిన తర్వాత యూటిలిటీస్ తరలింపు వ్యయాన్ని భరించేందుకు సమ్మతిస్తూ



ఎన్‌హెచ్ఏఐకు లేఖ పంపారు.

అధికారుల తీరుపై కేంద్రమంత్రి ఆగ్రహం

యూటిలిటీ తరలింపు వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించాలని మెలిక పెట్టినదెవరంటూ అధికారుల తీరుపై కేంద్రమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం యుటిలిటీస్ తరలింపు వ్యయాన్ని భరిస్తే భవిష్యత్‌లో టోల్ ఆదాయంలో సగం రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుందని కేంద్రమంత్రి అధికారులు ప్రకటించారు. యుటిలిటీస్ తరలింపు వ్యయాన్ని తామే భరిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. ఆర్ఆర్‌కు సంబంధించి భూ సేకరణ, విధానపరమైన ప్రక్రియలను వేగవంతం చేయడానికి ముఖ్యమంత్రికి కేంద్ర మంత్రి తెలిపారు. హైదరాబాద్ నుంచి విజయవాడ జాతీయ రహదారిని ఆరు వరుసల రహదారిగా, హైదరాబాద్ నుంచి కల్వకుర్తి వరకు ఉన్న రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించాలని కేంద్ర మంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారు. సీఆర్ఐఎఫ్ (కన్‌స్ట్రక్షన్ ఆఫ్ రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్) నిధులకు అవసరమైన ప్రతిపాదనలు పంపాలని కేంద్ర మంత్రి సిఎం రేవంత్‌రెడ్డికి సూచించారు. శ్రీశైలం ప్రాజెక్టు వద్ద కేంద్రం ఇచ్చిన కేబుల్ బ్రిడ్జిని మరో చోటుకు మార్చాలని నితిన్ గడ్కరీని సిఎం రేవంత్ వివరించారు. వీటితో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిపై కూడా ఇరువురు చర్చించారు.

# చండీగఢ్ మేయర్ పీఠం 'ఆప్'దే



న్యూఢిల్లీ: కేంద్ర పాలిత ప్రాంతం చండీగఢ్ మేయర్‌గా ఆప్ కౌన్సిలర్ కుల్దీప్ కుమార్‌ను ప్రకటించి మేయర్ ఎన్నికలపై గత కొన్ని వారాలుగా సాగుతున్న వివాదానికి సుప్రీంకోర్టు మంగళవారం తెరదించింది. అదే సమయంలో ఈ ఎన్నికలకు రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించిన అనిల్ మాసీని తీవ్రంగా మందలించిన సునీత ఆయనకు షోకాజ్ నోటీసు జారీచేయాలని ఆదేశాలు జారీ చేసింది. జనవరి 30న జరిగిన చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో ఆప్-కాం గ్రెస్ కూటమికి చెందిన 8 మంది ఓట్లను చెల్లనివిగా రిటర్నింగ్ అధికారి అనిల్ మాసీ ప్రకటించారు. బిజెపి అభ్యర్థి మనోజ్ సోంకర్‌ను విజేతగా ప్రకటించారు. ఆప్‌కు చెందిన కుల్దీప్ కుమార్‌కు 12 ఓట్లు రాగా బిజెపి అభ్యర్థి మనోజ్ సోంకర్‌కు 16 ఓట్లు వచ్చాయి. దీంతో బ్యాలట్ పేపర్లలో రిటర్నింగ్ అధికారి అక్రమాలకు పాల్పడ్డారని ఆప్ ఆరోపించింది. రిటర్నింగ్ అధికారి ప్రకటనను సవాలు చేస్తూ ఆప్ అభ్యర్థి కుల్దీప్ కుమార్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.రిటర్నింగ్ అధికారి ప్రవర్తనను తీవ్రంగా తప్పుపట్టిన సుప్రీం అనిల్ మాసీ ఇంటూ మార్కులు పెట్టి అనర్హమైనవిగా ప్రకటించిన ఆప్ కి చెందిన 8 మంది ఓట్లు చెల్లుబాటు అవుతుందని మంగళవారం ప్రకటించారు. మేయర్ ఎన్నిక ప్రక్రియను చట్ట విరుద్ధంగా అనిల్ మాసీ మార్చారని సుప్రీంకోర్టు, కోర్టు ఎదుట తప్పుడు వాంగ్మూలాన్ని ఇచ్చినందుకు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆప్ అభ్యర్థి దాఖలు చేసిన పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ బి పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఆప్ అభ్యరి థ్కుల్దీప్ కుమార్‌కు అనుకూలంగా పడిన ఓట్లను ఉద్దేశపూర్వకంగా అనర్హమైనవిగా రిటర్నింగ్ అధికారి మార్చారని ధర్మాసనం ప్రకటించారు. బబ్యాలట్ పేపర్లు చెల్లవని గుర్తించిన కారణంగానే తాను వాటిపై ఇంటూ మార్కు వేశానని రిటర్నింగ్ అధికారి సోమవారం కోర్టులో వాంగ్మూలం ఇచ్చారని, అయితే అవి సక్రమంగానే తాము గుర్తించామని ధర్మాసనం ప్రకటించింది. రిటర్నింగ్ అధికారి ప్రవర్తనను రెండు ఉదంతాలలో తప్పుపట్టాల్సిన అవసరం ఉంది, ఒకటి మేయర్ ఎన్నికల ప్రక్రియను ఇష్టారీతిగా మార్చినందుకు, మరొకటి కోర్టులో తప్పుడు వాంగ్మూలాన్ని ఇచ్చినందుకు ధర్మాసనం గుర్తించబడింది. ఈ కారణాల వల్ల ఆయనను బాధ్యుడిని చేయక తప్పదని. ఆయన అనాలోచితంగా తప్పుడు వాంగ్మూలాన్ని ఇచ్చారని భావించలేమని కూడా ధర్మాసనం ప్రదర్శించారు. చర్యలు ఎందుకు చేపట్టకూడదో సంజాయిషీ కోరుతూ అనిల్ మాసీకి షోకాజ్ నోటీసు జారీచేయాలని జుడిషియల్ రిజిస్ట్రార్‌ను ధర్మాసనం ఆదేశించింది. ఎన్నికల ప్రజాస్వామ్యానికి విఘాతం కలగకుండా చూడాల్సిన బాధ్యత తమకు ఉందని ధర్మాసనం. యావత్ ప్రజాస్వామ్య వ్యవస్థ సూత్రాలపై ఆధారపడి ఉంటుందని, ఎన్నికల ప్రజాస్వామ్యానికి చెందిన ప్రాథమిక తీర్పు సజావుగా వెలువడేందుకు న్యాయస్థానం చొరవచూపాల్సి ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేసింది. మొత్తం ఎన్నికల ప్రక్రియను కొట్టివేయడం సభ కాదని, ఓట్ల లెక్కింపు ప్రక్రియలో మాత్రమే అవకతవకలు జరిగినందున దాన్ని సరిచేయాల్సిన అవసరం ఉందని ధర్మాసనం.

ప్రజాస్వామ్యాన్ని కాపాడిన సుప్రీం: కేజ్రీవాల్

ఈ క్లిష్ట సమయంలో ప్రజాస్వామ్యాన్ని సుప్రీంకోర్టు కాపాడిందని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. చండీగఢ్ మేయర్ ఎన్నికల కేసులో తీసుకున్న నిర్ణయానికి ఆయన సుప్రీంకోర్టుకు ధన్యవాదాలు తెలిపారు. వివాదస్పదంగా మారిన చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో పోలైన ఓట్లను రికౌంటింగ్‌ని తెలిపిన సుప్రీం వాటిని పరిశీలించి రిటర్నింగ్ అధికారి తోసిపుచ్చిన 8 బ్యాలట్ పేపర్లు చెల్లుబాటు అవుతుందని తీర్పు ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడినందుకు సుప్రీంకోర్టుకు ధన్యవాదాలు తెలిపారు.

## రాచకొండ పరిధిలో 8మంది ఇన్‌స్పెక్టర్ల బదిలీ

హైదరాబాద్,రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న 8 మంది ఇన్‌స్పెక్టర్‌లు, నలుగురు సబ్ ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ తరుణ్‌జోషి ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన అధికారులు వెంటనే బాధ్యతలు స్వీకరించాలని ఆదేశించారు. హయత్‌నగర్ ఎస్‌హెచ్‌ఓగా జి.రామకృష్ణ, హయత్‌నగర్ డీఐగా జి.రుద్వీర్‌కుమార్, ఇబ్రహీంపట్నం ఎస్‌హెచ్‌ఓగా వి.సైదిరెడ్డి, బాలాపూర్ ఎస్‌హెచ్‌ఓగా టి.భూపతి, డి.యాలాద్రి స్పెషల్ బ్రాంచికి, ఎన్.అశోక్, ఉప్పల్ ట్రాఫిక్-1 ఇన్‌స్పెక్టర్‌గా ఇ.వెంకట్‌రెడ్డి, ఉప్పల్ ట్రాఫిక్-2 ఇన్‌స్పెక్టర్‌గా ఎ.సూర్యనాయక్ బదిలీ అయ్యారు.

# ఏపీ అసెంబ్లీలో ప్రాతినిధ్యం.. ఇదే కాంగ్రెస్ లక్ష్యం!

అమరావతి,ఈ సారి న్నికలలో ఎలాగైనా సరే ఏపీ అసెంబ్లీలో ప్రాతినిధ్యం ఉండాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ అడుగులు వేస్తోంది. రాష్ట్ర విభజన తరువాత జరిగిన రెండు ఎన్నికలలోనూ కాంగ్రెస్ కనీసం బోణీ కూడా కొట్టలేదు. సుదీర్ఘ కాలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అధికారంలో ఉన్న ఆ పార్టీ.. గత రెండు అసెంబ్లీలలోనూ జీరో స్థానాలతో సరిపెట్టుకుంది. అయితే ఈ సారి ఎలాగైనా సరే అసెంబ్లీలో కాలుపెట్టాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ పావులు కదుపుతోంది. టార్గెట్ 20 స్థానాలు అంటూ పట్టుదలగా అడుగులు వేస్తున్నారు. పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆ లక్ష్యంతో రంగంలోకి దిగిపోయిన వైఎస్ షర్మిల.. కుమారుడి పెళ్లి పనుల్లో ఒక వైపు ఉంటూనే.. రాష్ట్రమంతా ఇప్పటికే ఓ సారి సుడిగాలిలా చుట్టేశారు.ఇప్పుడు కుమారుడి పెళ్లి వేడుక కూడా పూర్తి అయిపోవడంతో ఇక ఆమె అవిశ్రాంతంగా ప్రచార పర్వంలో పాల్గొననున్నారు. ముఖ్యంగా దళిత-మైనారిటీల్లో ఆమెకు వస్తున్న మంచి స్పందన వస్తే కాంగ్రెస్ కేడర్‌లో కూడా జోష్ పెరిగింది. విభజన తర్వాత ఏపీలో.. ఉనికి మాత్రం మిగిలిపోయిన కాంగ్రెస్‌కు జవజీవాలు తీసుకొచ్చేందుకు ఉన్న ఏ అవకాశన్నీ పార్టీ హై కమాండ్ వదలడం లేదు. ఏపీసీసీ అధ్యక్షురాలుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ కుమార్తె షర్మిలారెడ్డికి బాధ్యతలు అప్పగించడం కూడా కాంగ్రెస్ వ్యూహంలో భాగమే అంటారు. రాష్ట్ర విభజన తరువాత అప్పటి వరకూ కాంగ్రెస్ ఓటు బ్యాంకుగా ఉన్న దళిత-మైనారిటీలు వైసీపీకి మళ్లాయి. షర్మిల పార్టీ రాష్ట్ర పగ్గాలు స్వీకరించిన తరువాత ఆ ఓటు బ్యాంకు మళ్లీ కాంగ్రెస్ వైపు అవకాశాలున్నాయని కాంగ్రెస్ గట్టిగా నిలదీస్తోంది. రాష్ట్ర విభజన తరువాత స్తబ్దతగా ఉన్న కాంగ్రెస్ నేతలు షర్మిల పార్టీ రాష్ట్ర పగ్గాలు స్వీకరించిన అనంతరం తిరిగి మారారని పరిశీలకులు సైతం విశ్లేషిస్తున్నారు. అంతే కాకుండా ఏపీ పీసీసీ పగ్గాలు షర్మిల అందుకున్న తరువాత మీడియా కూడా కాంగ్రెస్ పార్టీకి ఒకింత ప్రాధాన్యత ఇస్తున్న వాతావరణం. ముఖ్యంగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీపై షర్మిల విరుచుకుపడుతున్న తీరు జనాలను కూడా ఆకర్షిస్తోంది. ముఖ్యంగా సొంత అన్న, ఏపీ సీఎం జగన్ పై షర్మిల సూటిగా, నిర్మొహమాటంగా చేస్తున్న విమర్శలు ఇప్పటికే జగన్ పాలనపై విసుగెత్తి ఉన్న ప్రజలకు అండగా నిలుస్తున్నాయి.ఎస్సీ ఎస్టీలపై షర్మిల సీరియస్ గా దృష్టి సారించడంతో ఈ సారి ఆయా నియోజకవర్గాల్లో వైసీపీ గడ్డు పరిస్థితిని ఎదుర్కొనే అవకాశాలున్నాయని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అదే సమయంలో అన్నకే కాదు, తనకూ సొంత జిల్లా అయిన కడపపై కూడా షర్మిల దృష్టి సారించారు. సొంత బాబాయ్ వివేకా హత్య కేసు విషయంలో జగన్ సర్కార్ వ్యవహరించిన తీరును, ఆ హత్య కేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న వైఎస్ అవినాష్ రెడ్డిని కాపాడేందుకు మొత్తం అధికారన్నంతా జగన్ వైనాన్ని ఎండగట్టేలో వివేకా కుమార్తె



డాక్టర్ సునీతను కాంగ్రెస్ గూటికి చేర్చుకుని కడప పార్లమెంటు నియోజకవర్గం నుంచి బరిలోకి దింపేలా షర్మిల వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు జగన్ కడప కోట బద్దలయ్యే అవకాశాలు ఉన్నాయి. చెప్పారు. అంతే కాకుండా వైసీపీలోని అసంతృప్త నేతలు, టికెట్ దక్కని వారికి 'చేయి' అందించి వైసీపీని దెబ్బకొట్టేందుకు కూడా షర్మిల వ్యూహ రచన జరుగుతోందని అంటున్నారు. అయితే షర్మిల ఏపీసీసీ పగ్గాలు అందుకున్న తరువాత కాంగ్రెస్ లో గతంలో నిస్తేజం పోయి జోష్ కనిసిస్తున్నా.. షర్మిల ఒంటరి పోరు ఒక్కటే కాంగ్రెస్ ను లక్ష్యానికి చేరుకునేలా చేసే అవకాశం లేదన్న పరిశీలకుల విశ్లేషణల నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానం ఏపీ ప్రచారంలోకి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు రెడీ అయిపోయింది. తెలంగాణలో ఒక వైపు ఎన్నికల ప్రచార బాధ్యతలు భుజస్కంధాల మీద రేవంత్ కూడా సాటి తెలుగురాష్ట్రమైన ఏపీలో కాంగ్రెస్ పుంజుకోవడానికి తనవంతు సహకారం అందించిందని సాయి అన్నారని చెప్పారు. రేవంత్ కు తోడు వైఎస్ ఆత్మగా గుర్తింపు పొందిన రాజ్యసభ మాజీ సభ్యుడు కెవిపిరామచంద్రరావు కూడా షర్మిలకు అండదండగా నిలుస్తున్నారు.ఇప్పటికే ఆయన సారథ్యంలో అసెంబ్లీ అభ్యర్థుల ఎంపిక మొదలైంది. ఏపీలో రాజకీయ పరిస్థితులు, నియోజకవర్గాలలో బలాబలాలు, సామాజిక సమీకరణలపై సంపూర్ణ అవగాహన ఉన్న కెవిపి తన అనుభవాన్నంతా రంగరించి కాంగ్రెస్ లక్ష్యాన్ని సాధించేందుకు అవసరమైన వ్యూహాలు రచిస్తున్నారని పార్టీలు చెబుతున్నాయి. మొత్తం మీద ఏపీలో కాంగ్రెస్ ఏ మేరకు పుంజుకుంటే.. ఆ మేరకు వైసీపీ కుదేలు కావడం ఖాయమని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. మొత్తం మీద దాదాపు పదేళ్ల తరువాత ఏపీ కాంగ్రెస్ లో ఉత్సాహం, ఉత్తేజం కనిపిస్తున్నాయన్నది వాస్తవమని సామాన్య జనం కూడా అంగీకరిస్తున్నారు.

# మూడు రాజ్యసభ స్థానాలు ఏకగ్రీవం..



హైదరాబాద్, రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించే మూడు రాజ్యసభ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. ఈ మేరకు రిటర్నింగ్ అధికారి ఉపేందర్‌రెడ్డి ఏక్రగీవంగా ఎన్నికైన వారి జాబితాను ప్రకటించారు. బీఆర్ఎస్ నుంచి వద్దిరాజు రవిచంద్ర, కాంగ్రెస్ నుంచి రేణుకాచౌదరి, అనిల్‌కుమార్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరి పదవీ కాలం ఏప్రిల్ 3 నుంచి ప్రారంభంకానున్నది. ప్రస్తుతం రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న బీఆర్ఎస్ సభ్యులు సంతోష్‌కుమార్, బడుగుల లింగయ్యయాదవ్, వద్దిరాజు రవిచంద్రల పదవీకాలం ఏప్రిల్ 2తో ముగియనున్నది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికలను నిర్వహించింది. అసెంబ్లీలో శాసనసభ్యుల సంఖ్య ఆధారంగా రెండు కాంగ్రెస్‌కు, ఒకటి బీఆర్ఎస్‌కు దక్కాయి. కొత్తగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్ర, అనిల్‌కుమార్‌లు మంగళవారం రిటర్నింగ్ అధికారి నుంచి ధ్రువపత్రాలను స్వీకరించారు.

విభజన హామీలపై కేంద్రాన్ని నిలదీస్తాం

విభజన హామీలు నెరవేర్చేందుకు, కేం ద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబట్టేందుకు ప్రయత్నిస్తానని బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర పేర్కొన్నారు. విభజన చట్టంలో పేర్కొన్న అంశాలపై కేంద్రాన్ని నిలదీస్తామని తెలిపారు. రాజ్యసభ సభ్యుడిగా రెండోసారి ఎన్నికైన అనంతరం 'నమస్తే తెలంగాణ'తో ఆయన మాట్లాడుతూ తనకు రెండోసారి రాజ్యసభకు అవకాశం కల్పించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. తనపై కేసీఆర్ చూపిన ప్రేమ, ఆదరణ, విశ్వాసాన్ని వమ్ముచేయకుండా బీఆర్ఎస్ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్‌కు పునర్వైభవం తీసుకొచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణ ప్రయోజనాలు కాపాడేందుకు కేసీఆర్ సూచనలు, ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తానని తెలిపారు.

అమరవీరులకు నివాళి

రెండోసారి రాజ్యసభకు ఎన్నికైన రవిచంద్ర గన్‌పార్క్ వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. ఎంపీ వెం ట ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవ య్య, అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుట్టం పురుషోత్తం ఉన్నారు.

రాజ్యసభకు సోనియా, నడ్డా.. మొత్తం 41 మంది ఏకగ్రీవం

న్యూఢిల్లీ,దాదాపు 25 ఏళ్లు లోక్‌సభకు అధ్యక్షత వహించిన కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ తాజాగా రాజ్యసభలో అడుగుపెట్టబోతున్నారు. రాజస్థాన్ నుంచి ఆమె పెద్దలసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా.. గుజరాత్ నుంచి ఎన్నికయ్యారు. దేశంలో 15 జాబితాల ఖాళీ అయిన 56 రాజ్యసభ స్థానాలకు గాను 41 చోట్ల ఏకగ్రీవంగా సభ్యులుగా ఎన్నికయ్యారు. మిగిలిన చోట్ల షెడ్యూల్ ప్రకారం ఈ నెల 27న ఎన్నిక జరుగనుంది.ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఇటీవలే కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరిన మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చవాన్, కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, ఎల్ మురగన్ ఉన్నారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్‌లోని ఖాళీ స్థానాలకు ఫిబ్రవరి 27న పోలింగ్ జరిగింది.అత్యధికంగా బీజేపీ 20 స్థానాలు, కాంగ్రెస్ 6 స్థానాలు, తృణమూల్ కాంగ్రెస్ 4, వైఎస్సార్ కాంగ్రెస్ 3, ఆర్జేడీ 2, బీజేడీ 2, ఎన్సీపీ, శివసేన, బీఆర్ఎస్, జేడీ(యూ) చెరొక ఏకగ్రీవంగా గెలుచుకున్నాయి. 41 స్థానాల్లో ఇతర అభ్యర్థులెవరూ పోటీ లేకపోవటంతో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిశాక రిటర్నింగ్ అధికారులు వారిని విజేతలుగా ప్రకటించారు. 56 ఖాళీలకు గాను 50 చోట్ల సభ్యులు ఏప్రిల్ 2న పదవీ విరమణ చేయనుండగా.. మరో ఆరుగురు ఏప్రిల్ 3న పదవీ విరమణ చేయనున్నారు. యూపీలో 10, కర్ణాటకలో 4, హిమాచల్‌లో ఒక స్థానానికి ఎన్నిక జరగాల్సి ఉంది.

# మార్చిలో ఎన్నికల నోటిఫికేషన్

న్యూఢిల్లీ, సార్వత్రిక ఎన్నికలతేదీలపై కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు దాదాపు పూర్తయినట్లు తెలుస్తోంది. ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని ఇప్పటికే చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ప్రకటించారు. ఈ క్రమంలో త్వరలోనే నోటిఫికేషన్ వెలువడుతుందని ప్రచారం సాగుతోంది. గత లోక్‌సభ ఎన్నికలకు 2019 మార్చి 10న షెడ్యూల్‌ను ప్రకటించారు. ఏప్రిల్ 11 నుంచి మే 19వ తేదీ వరకు ఏడు దశల్లో పోలింగ్ జరిగింది. మే 23న ఓట్ల లెక్కంపు చేపట్టి ఫలితాలను ప్రకటించారు. ఈసారి కూడా ఏప్రిల్-మే నెలల్లోనే ఎన్నికలు నిర్వహించేలా ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. షెడ్యూల్ ప్రకటించగానే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఈ నేపథ్యంలో లోక్‌సభ, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఈసీ గత కొన్ని రోజులుగా రాష్ట్రాల్లో వరుస పర్యటనలు చేస్తున్న విషయం తెలిసిందే. రాజకీయ పార్టీలు, స్థానిక అధికారులతో సమావేశాలు నిర్వహించిన అధికారులు షెడ్యూల్‌ను సిద్ధం చేసినట్లు సమాచారం. మార్చి 9వ తేదీ తర్వాత ఈసీ ఎన్నికల తేదీలను ప్రకటించే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. దేశవ్యాప్తంగా లోక్‌సభతోపాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీలకు ఈ ఏడాది మేలోగా ఎన్నికలు జరగాల్సి ఉంది. వీటితో పాటు జమ్మూకశ్మీర్‌లోనూ అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించాలని ఈసీ భావిస్తోంది. ఇందుకోసం మార్చి




8-9 తేదీల్లో కేంద్ర ప్రభుత్వ అధికారులతో ఈ బృందం సమావేశం కానున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. జమ్మూకశ్మీర్‌లో భద్రతా పరిస్థితులు, బలగాలపై అందులో చర్చించనున్నారు. ఆ తర్వాత మార్చి 12-13 తేదీల్లో ఈసీ బృందం జమ్మూకశ్మీర్‌లో పర్యటించి క్షేత్రస్థాయిలోని పరిస్థితులను పరిశీలించనుంది. లోక్‌సభతో పాటే స్థానిక అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించే అవకాశాలపై ఒక అంచనాకు రానున్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత మార్చి రెండోవారంలో సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించనున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com